# ప్రజా తపన

prajathapana.com

News that matters




పవిత్రత లోపించిన ఆలోచన, అపవిత్రమైన కార్యంతో సమానమైనదే. కోరికల్ని అదుపు చేస్తే ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవచ్చు. లైంగిక శక్తిని ఆధ్యాత్మిక మార్గంలోకి మరల్చండి.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 53 శనివారం 08 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించండి

**ప్రజా తపన,న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా మరోసారి కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కరోనా కేసుల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భేటీలో అన్ని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు పాల్గొన్నారు. ఆయా రాష్ట్రాల్లోని వైరస్ వ్యాప్తిపై ఆరా తీశారు. కొవిడ్ టెస్ట్‌లతో పాటు, జీనోమ్ సీక్వెన్సింగ్ గురించీ ప్రస్తావించారు మన్‌సుఖ్ మాండవీయ. ఎవరూ ఆందోళన చెందకూడదని, అప్రమత్తంగా ఉండి వైరస్ వ్యాప్తిని అడ్డుకోవాలని సూచించారు. అన్ని రాష్ట్రాల ఆరోగ్యమంత్రులు రివ్యూ మీటింగ్‌లు నిర్వహించాలని తెలిపారు. ప్రికాషనరీ డోసులు పంపిణీ చేయాలని తెలంగాణ ఆరోగ్య మంత్రి హరీష్ రావు అడగగా...అందుకు మాండవీయ అనూహ్యంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వాలే వాటిని కొనుగోలు చేసుకోవాలని చెప్పారు. “ఇప్పుడు మనమంతా అప్రమత్తంగా ఉండాలి. అనవసరపు భయాలు పెట్టుకోవద్దు. అన్ని రాష్ట్రాల ఆరోగ్య మంత్రులు రివ్యూ మీటింగ్ నిర్వహించాలి. మౌలిక వసతులు ఎలా ఉన్నాయో సమీక్షించుకోవాలి. ఆ మేరకు అన్నింటికీ సిద్ధంగా ఉండాలి. ఏప్రిల్ 10, 11వ తేదీల్లో మాక్ డ్రిల్




నిర్వహించాలి. అన్ని ఆసుపత్రులనూ సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేలా అన్ని చర్యలు తీసుకోవాలి. ప్రజలెవరూ ఆందోళన చెందొద్దు. హాట్‌స్పాట్‌లు గుర్తించడమే కీలకం. అలాంటి చోట్ల టెస్టింగ్ సంఖ్యను పెంచాలి. “

– మన్‌సుఖ్ మాండవీయ, కేంద్ర ఆరోగ్య మంత్రి

దేశ రాజధాని ఢిల్లీలో కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే...ఢిల్లీతో పాటు మరి కొన్ని రాష్ట్రాలూ అప్రమత్తమయ్యాయి.


(మిగతా 2లో)




# కమలం గూటికి కిరణం

**ప్రజా తపన,న్యూఢిల్లీ:**

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరడం అనూహ్య పరిణామం. ఆయన కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడు. రాష్ట్ర విభజన నిర్ణయంతో పార్టీపై విశ్వాసం కోల్పోయారు. తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరినా యాక్టివ్ కాలేకపోయారు. కాంగ్రెస్ హైకమాండ్ తన సూచనలు పట్టించుకోకపోవడం ఎలాంటి బాధ్యతలు ఇవ్వకపోవడంతో ఆయన సైలెంట్ అయిపోయారు. అయితే బీజేపీలో చేరడం మాత్రం అనూహ్యం. కిరణ్‌ను బీజేపీలోకి తీసుకురావడంలో ఏపీబీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయన నిరంతరం.. అటు హైకమాండ్‌తో ఇటు కిరణ్ కుమార్ రెడ్డితో చర్చలు జరిపి బీజేపీలో చేరికకు మార్గం సుగమం చేసినట్లుగా తెలుస్తోంది. విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్ర విభజన జరిగింది. అయితే ఈ విభజనను


(మిగతా 2లో)


# జైలునుంచి బండి సంజయ్ విడుదల

**ప్రజా తపన, కరీంనగర్**

పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో అరెస్టయిన తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ శుక్రవారం ఉదయం కరీంనగర్ జైలునుంచి విడుదల అయ్యారు. అయనకు హనమకొండ కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. సంజయ్ బయటకు రానున్న విషయం తెలియగానే జూ లు వద్దకు భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు వచ్చాయి. దీంతో పోలీసులు జైలు పరిసరాల్లో 144 సెక్షన్


(మిగతా 2లో)






# చంద్రబాబు సెల్ఫీ చాలెంజ్

**ప్రజా తపన, నెల్లూరు:**

ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. ప్రతిపక్ష నేత చంద్రబాబు వినూత్నమైన చాలెంజ్ విసిరారు. నెల్లూరులో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన చంద్రబాబు అక్కడ టిడ్కో ఇళ్ల దగ్గర ఆగారు. వాటితో సెల్ఫీ దిగారు. ఆ తర్వతా సోషల్ మీడియాలో సీఎం జగన్‌కు సవాల్ చేశారు. ఇవే మా ప్రభుత్వ హయాంలో పేదలకు ఒక్క నెల్లూరులోనే కట్టిన వేలాది టిడ్కో ఇళ్ళు. రాష్ట్రంలో నాడు నిర్మించిన లక్షల టిడ్కో ఇళ్లకు సజీవ సాక్ష్యాలని.. మీ ప్రభుత్వ హయాంలో కట్టిన ఇళ్లు ఎక్కడ అని ప్రశ్నించారు. చంద్రబాబు చూపించిన టిడ్కో ఇళ్లకు బ్లూ , వైట్ కలర్స్ వేసి ఉన్నాయి. అవి వైఎస్‌ఆర్‌సీపీ పార్టీ రంగులు. కానీ ఇళ్లు కట్టింది మాత్రం తెలుగుదేశం పార్టీ హయాంలో. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధతో


(మిగతా 2లో)


# గంజాయి వద్దు బ్రో



**ప్రజా తపన, శింగనమల**

టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శింగనమల నియోజకవర్గంలో శుక్రవారం కొనసాగింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాదయాత్ర లో నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ లు గంజాయి వద్దు బ్రో అంటూ క్యాంపెయిన్ చేస్తున్నారు. యువత లోకేష్ పాదయాత్ర కి సంఘీభావం తెలిపి యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గంజాయి వద్దు బ్రో అని రాసి ఉన్న టీ షర్టులు, క్యాపులు యువత, టిడిపి నాయకులు, తెలుగు


(మిగతా 2లో)


# అట్టహాసంగా జగనన్న భవిష్యత్ కార్యక్రమం



**ప్రజా తపన, విజయవాడ,:**

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని వైఎస్ఆర్‌సీపీ నేతలు అట్టహాసంగా ప్రారంభించారు. వైసీపీ ప్రజా ప్రతినిధులు.. ఎమ్మెల్యేలు, గృహ సారథులు కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తున్నారు. ఈ నెల 20 వరకు ఈ కార్యక్రమం జరగనుంది. శుక్రవారం నుంచి


(మిగతా 2లో)

# హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించండి

(మొదటిపేజీ తరువాయి)

మళ్లీ కరోనా నిబంధనలు పాటించాలంటూ ప్రజలకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నాయి. ఈ జాబితాలో హిమాచల్ ప్రదేశ్ కూడా ఉంది. ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుకు కీలక ఆదేశాలిచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో తప్పనిసరిగా మాస్కులు ధరించాలని వెల్లడించారు. కరోనా వ్యాప్తి చెందకుండా ఈ జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. పంజాబ్ ఆరోగ్యమంత్రి బల్బీర్ సింగ్ కూడా ప్రజల్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ప్రభుత్వం అన్ని విధాలా సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో కరోనా సోకిన వాళ్లెవరూ ఎఅజలో లేరని స్పష్టం చేశారు. ఆక్సిజన్ ప్లాంట్‌లు అన్నీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాలు 5 సూత్రాలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించింది. కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ ఇవే సూత్రాలు అమలు చేయాలని స్పష్టం చేసింది. టెస్ట్, ట్రాక్, ట్రీట్, వ్యాక్సినేషన్‌తో పాటు కొవిడ్ నిబంధనలు పాటించాలని తేల్చి చెప్పింది. ఇందుకు సంబంధించి మాక్ డ్రిల్ కూడా చేస్తామని కేంద్రం వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇది అమలవుతుందని తెలిపింది.

# జైలునుంచి బండి సంజయ్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేశారు. జైలు బయట వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు.

బండి సంజయ్ మీడియాతో మాట్లాడాతూ మంత్రి కేటీఆర్ ను పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. టీఎస్పీఎస్సి, టెన్త్ పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారించాలని డిమాండ్ చేశారు. ఒక్కో నిరుద్యోగికి లక్ష రూపాయలు ఇవ్వాలని సంజయ్ డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబమే లీకుల, లీక్కర్ వీరుల కుటుంబమని సంజయ్ ఆరోపించారు. అటు వరంగల్ సీపీ పై సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీపీ రంగనాథ్ చెప్పినవన్నీ నిజాలేనా అని ప్రశ్నించారు. నిజాయితీ ఉంటే ఫోటో పక్కన పెట్టి మూడు సింహాలపై ప్రమాణం చేయాలన్నారు.

## బండికి ఘన స్వాగతం

కరీంనగర్ జైలునుంచి విడుదల అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు పార్టీ కార్యకర్తలు దారి పొడవునా ఘన స్వాగతం పలికారు. జై బీజేపీ...జైజై బండి సంజయ్ అంటూ నినదిస్తూ కదం తొక్కారు. పలు చోట్ల బాణా సంచా పేలుస్తూ నినాదాలు చేస్తూ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ కోర్టు చౌరస్తా వద్దనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అయన పూల మాల వేసి నివాళులు అర్పించారు. బండి సంజయ్ ను భుజాల మీద ఎత్తుకుని బీజేపీ కార్యకర్తలు నడిచారు.

# కమలం గూటికి కిరణం

(మొదటిపేజీ తరువాయి)

కిరణ్ కుమార్ రెడ్డి వ్యతిరేకించారు. ఆ సమయంలో సమైక్యాంధ్ర ఉద్యమం ప్రారంభించారు. ఆ సమయంలో పదవులు ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరూ కిరణ్ కుమార్ రెడ్డితో నడవడానికి ముందుకు రాలేదు. కానీ రాయలసీమ జిల్లాల నుంచి విష్ణువర్ధన్ రెడ్డి.. కిరణ్ కుమార్ రెడ్డి చేపట్టిన సమైక్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ సమయంలో కిరణ్ కుమార్ రెడ్డికి విష్ణువర్ధన్ రెడ్డి సన్నిహితమయ్యారు. అప్పట్నుంచి ఉన్న సన్నిహిత సంబంధాలతో ఇప్పుడు పార్టీని బలోపేతం చేయడానికి విష్ణువర్ధన్ రెడ్డి ఉపయోగించుకున్నారు. సమైక్యాంధ్ర ఉద్యమం తర్వాత రాష్ట్ర విభజన జరగడంతో పూర్తి స్థాయిలో బీజేపీలో యాక్టివ్ అయిన విష్ణువర్ధన్ రెడ్డి నెహ్రూ యువ కేంద్ర వైస్ చైర్మన్‌గా సమర్థంగా పని చేస్తూ జాతీయ స్థాయి నేతల అభిమానాన్ని చూరగొన్నారు. పార్టీ బలోపేతం కోసం విష్ణువర్ధన్ రెడ్డి కష్టరపడే తీరు పెద్దలకు నచ్చింది. కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరితే మంచి ఫలితాలు వస్తాయని ఆయన భావించారు. మొదట కిరణ్ కుమార్ రెడ్డిని సంప్రదించారు. ఏపీలో బీజేపీ ఎదడగానికి ఉన్న అవకాశాలపై చర్చించి.. పార్టీలో చేరేలా ఒప్పించారు. తర్వాత విష్ణువర్ధన్ రెడ్డి బీజేపీ హైకమాండ్ పెద్దలతోనూ మాట్లాడారు. నిజానికి మాజీ ముఖ్యమంత్రి స్థాయి నేతను పార్టీలో చేర్చుకోవాలంటే చిన్న విషయం కాదు. ఎందుకంటే పార్టీలో చేరే ఆ నేతకు సముచిత గౌరవం ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాంటి సమస్యలన్నింటినీ విష్ణువర్ధన్ రెడ్డి పరిష్కరించారు. ఇటు కిరణ్ రెడ్డితో అటు హైకమాండ్‌తో సంప్రదింపులు జరిపి చివరికి లైన్ క్లియర్ చేశారు. ఆయన పట్టుదల ఫలించి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీ సభ్యుడయ్యారు. అందుకే ఢిల్లీలో కిరణ్ రెడ్డి బీజేపీలో చేరిక సమయంలో కూడా విష్ణువర్ధన్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు.

ఏపీలో ఎవ్వరిని సంప్రదించలేదు

కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ అధినాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తాను ఎప్పుడూ కాంగ్రెస్ వీడుతానని అనుకోలేదన్నారు. కాంగ్రెస్ చేసిన పొరపాటు నిర్ణయాలు కారణంగా ఆంధ్రప్రదేశ్ విడిపోయిందన్నారు కిరణ్‌కుమార్ రెడ్డి. దాని వల్ల ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్తిగా నాశనమైందని అభిప్రాయపడ్డారు. కనీసం రాష్ట్రంలో ఎవర్నీ సంప్రదించకుండా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. విభజన కోసం ఎవర్ని నియమించారో వాళ్లెవరూ తమతో మాట్లాడలేదన్నారు. పట్టించుకోలేదని ఆరోపించారు.

2019 నాటికి కాంగ్రెస్ ఎంత నష్టపోయిందో.. బీజేపీ అంతకు మించి బలపడిందన్నారు కిరణ్‌కుమార్ రెడ్డి. జబ్బును కనిపెట్టి దానికి మందు వేయాలనే ఆలోచన కాంగ్రెస్ ఎప్పుడూ చేయలేదన్నారు. ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం కూడా చేయలేకపోయిందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ అన్ని రాష్ట్రాల్లో బలహీనపడుతూ నాశనమయ్యే స్థితికి వచ్చిందని కామెంట్ చేశారు. దేశాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే బీజేపీ పని చేస్తుందన్నారు కిరణ్‌కుమార్ రెడ్డి. ఆ విషయంలో బీజేపీ నేతలందరిలో కనిపిస్తోందని అన్నారు. మోదీ, అమిత్‌షా సహా బీజేపీ అధినాయకత్వం డైరెక్షన్ చాలా బాగుందని కితాబు ఇచ్చారు. నిర్ణయాలు తీసుకోవడంలో సమర్థత కనిపిస్తోందని అన్నారు. గెలవాలనే తపన, దూరదృష్టి బీజేపీలో మాత్రమే కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అతి విశ్వాసంతో తీసుకున్న నిర్ణయాల వల్లే దేశవ్యాప్తంగా పార్టీ ఓటమి పాలవుతూ వస్తోందన్నారు కిరణ్ కుమార్ రెడ్డి. అధినాయకత్వం చెప్పిందే వేదం అంటారే కానీ... కింది స్థాయిలో ఏం జరుగుతుందో పట్టించుకునే వాళ్లు ఒక్కరూ లేరని ఎద్దేవా చేశారు. నేతల, పార్టీ శ్రేణుల అభిప్రాయంతో పని లేకుండా నిర్ణయాలు తీసుకుంటారని అందుకే కాంగ్రెస్ క్షీణదశకు చేరిందని విమర్శించారు. అంతకు ముందు మాట్లాడిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి.. కిరణ్‌కుమార్ రెడ్డి కొత్త ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారని అన్నారు. ఎంతో గొప్ప పొలిటికల్ హిస్టరీ ఉన్న ఫ్యామిలీ నుంచి వచ్చిన కిరణ్ కుమార్‌రెడ్డి బీజపీలో చేరడం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు ప్రహ్లాద్ జోషి. ఆయన రాకతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పార్టీకి మరింత బూస్టప్ వచ్చినట్టు అవుతుందన్నారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు ప్రహ్లాద్ జోషి. స్వతహాగా క్రికెటర్ అయిన కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పుడు ఇన్నింగ్స్ ప్రారంభించారని... ఇకపై ఏపీలో బ్యాటింగ్ జోరందుకుంటుందని అన్నారు.

# గంజాయి వద్దు బ్రో

(మొదటిపేజీ తరువాయి)

యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, టిడిపి కార్యకర్తలు, వాలంటీర్లు ధరించారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఏపి గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా మారింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆఖరికి తిరుమల ని కూడా వైసిపి గంజాయి మాఫియా వదలడం లేదు అంటూ లోకేష్ ఆగ్రహం. తిరుమల లో గంజాయి అమ్ముతున్నారు అంటే ఎంత దారుణమైన పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చని లోకేష్ అన్నారు. గంజాయి వలన యువత భవిష్యత్తు నాశనం అవుతుంది. తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. టిడిపి హయాంలో 40వేల కోట్ల రూపాయిలు విలువ చేసే గంజాయి ని తగలబెడితే ఇప్పుడు ఏకంగా వైసిపి నాయకులు గంజాయి పంట వేస్తున్నారని ఆరోపించారు. పాదయాత్ర లో ఉండగా చంద్రగిరి లో ఒక తల్లి వచ్చి తన కుమార్తె గంజాయి కి బానిస అయ్యింది అని చెప్పింది. ఆ సంఘటన నన్ను కలచివేసింది. అందుకే గంజాయి కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చెయ్యాలని నిర్ణయం తీసుకున్నాం. టిడిపి హయాంలో పెట్టిన డిఎడిక్షన్ సెంటర్లు కూడా వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసారు. యువత అంతా డ్రగ్స్, గంజాయి కి దూరంగా ఉండాలి అని పిలుపు ఇస్తున్నానని అన్నారు. .

# చౌంపి పంచాయతీ లో భూమి రీ సర్వే చేయండి



**అల్లూరి సీతారామరాజు**

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే చేపడుతోందని అయితే మండలంలోని ప్రతి పంచాయతీల్లో శాస్వత భూ సమస్యకు పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తూ ఉంటే చౌంపి పంచాయతీ లో మాత్రం వాటికి భిన్నంగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి వివరాలు ఇలా ఉన్నాయి చౌంపి పంచాయతీ లో ఇప్పటి వరకు ఏ ఒక్క గ్రామంలో కూడాను భూమి రీ సర్వే చేయలేదని పప్పుడువలస గ్రామస్తులు,రైతులు ఆరోపిస్తున్నారు. ఈ రోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సభబని ప్రశ్నిస్తున్నారు దీంతో రైతులు ఎంతగానో నష్టపోతున్నామని వాపోతున్నారు ఎన్ని ప్రభుత్వాలు మారినా శాస్వత భూ సమస్యకి పరిష్కారం చేయాలనే ఆలోచన ఏ ఒక్క ప్రభుత్వం ముందడుగు వేయలేదని అయితే రైతులకు లబ్ధి పొందేలా భూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం తో రైతులు ఎంతో సంతోషించామని కానీ అధికారులు మాత్రం భూమి రీ సర్వే ఇప్పటి వరకు మొదలు పెట్టకపోవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు అసలు రీ సర్వే చేస్తారా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని రికార్డు లో చాల వరకు పాత వివరాలు ఉండటం విస్తిర్ణంలో తేడాలు భూమి ఒకరిది అయితే రికార్డులో వేరొక వ్యక్తి పేరు ఉండటం వంటి సమస్యలతో సతమతమవుతున్నామని వాపోతున్నారు ఆయ పంచాయతీ లలో సంబంధిత అధికారులు రీ సర్వే లు మొదలు పెట్టి చివరి దశకు చేరుకున్న చౌంపి పంచాయతీ లో మాత్రం అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు విమర్శలు గుప్పిస్తున్నారు రైతులకు ఉపయోగపడే పనుల్లో అధికారులు అలసత్వం వహించడం తగదని ఎంత మాత్రం మంచిది కాదని వాపోతున్నారు ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి భూమి రీ సర్వే కు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. పంచాయతి విఆర్ఓ ను వివరణా కోరగా చౌంపి పంచాయతీ పరిధిలోని ఎక్కువ మంది రైతులు ఉండటంతో రీ సర్వే ఆలస్యం అవుతుందని అయితే పరికరాలు కూడా తక్కువ గా ఉందని ఏది ఏమైనప్పటికి భూమి రీ సర్వే తప్పకుండా జరుగుతుందని అన్నారు.

# చంద్రబాబు సెల్ఫీ చాలెంజ్

(మొదటిపేజీ తరువాయి)

నెల్లూరు పట్టణ శివార్లలో అపార్ట్‌మెంట్లు నిర్మించారు. లబ్ధిదారులకు మూడు కేటగిరీల కింద ఇళ్ల నిర్మాణం చేపట్టారు. 300 చదరపు అడుగుల ఇంటికి లబ్ధిదారుడు రూ.500 డిపాజిట్ చెల్లిస్తే చాలు. 365 చదరపు అడుగుల ఇంటికి రూ.50 వేలు, 430 చదరపు అడుగుల ఇంటికి రూ.లక్ష డిపాజిట్ చెల్లించాలని నిర్ణయించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేసింది. 300 చదరపు అడుగుల ఇళ్లు 1.43 లక్షలు, 365 చదరపు అడుగుల ఇళ్లు 44 వేలు, 430 చదరపు అడుగుల ఇళ్లు 74 వేలు.. మొత్తం 2.61 లక్షల ఇళ్ల నిర్మాణాలను దాదాపు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, లబ్ధిదారుడి బ్యాంకు రుణంతో కలిపి ఈ ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో ఇళ్లను పంపిణీ చేసే క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో కార్యక్రమం ఆగిపోయింది. వైసీపీ సర్కారు వచ్చాక పూర్తయిన ఇళ్లను కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. దీంతో పలుచోట్ల నిర్వహణ లేక పక్కా భవనాలు పాడు పడుతున్నాయి. వాటిలో పిచ్చిమొక్కలు పడ్డాయి. ప్రతిపక్షాలు, లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేయడంతో వాటికి రంగులు వేయించి.. మిగిలిన పనులు పూర్తి చేసి పంపిణీ చేయాలనుకుంటున్నారు కానీ .. రంగులు మాత్రం వేశారు..ఇతర పనులు మాత్రం ఆగిపోయాయన్న



విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు డిపాజిట్లు తగ్గిస్తామని వైసీపీ సర్కారు ఆర్భాటంగా ప్రకటించింది. 300 చదరపు అడుగుల ఇళ్లను ఒక్క రూపాయికే ఇస్తామని చెప్పింది. 365 చదరపు అడుగుల ఇళ్లను రూ.25 వేలకు, 430 చదరపు అడుగుల ఇళ్లను రూ.50 వేలకే ఇస్తామని సీఎం జగన్ ఆర్భాటంగా ప్రకటించారు. లబ్ధిదారులు చెల్లించిన డిపాజిట్లలో సగం తిరిగి ఇచ్చేలా ఆదేశాలు కూడా ఇచ్చారు. మూడు కేటగిరీల్లో నిర్మించిన ఇళ్లకు సంబంధించి రూ.లక్ష డిపాజిట్ కట్టిన లబ్ధిదారులకు రూ.50 వేలకు, రూ.50 వేలు కట్టినవారికి రూ.25 వేలకు, రూ.500 డిపాజిట్ చెల్లించిన వారికి రూపాయికే ఇళ్లు ఇస్తామని జగన్ సర్కారు ఉత్తర్వులు జారీచేసింది. కానీ ఇప్పటి వరకూ ఇళ్లు కూడా ఇవ్వలేదు.. డిపాజిట్లు కూడా ఇవ్వలేదని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. చంద్రబాబు సెల్ఫీ చాలెంజ్ క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీడీపీ నేతలు విస్తృతంగా చంద్రబాబు సోషల్ మీడియా పోస్టును వైరల్ చేస్తున్నారు.

# అట్టహాసంగా జగనన్న భవిష్యత్ కార్యక్రమం

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 20 వరకు జరగనున్న... కార్యక్రమంతో ఎమ్మెల్యే లు... ప్రజాప్రతినిధులు... నియోజక వర్గ నేతలు.. గృహ సారథులతో ప్రజల్లోకి వెళ్ళేందుకు జగన్ ప్లాన్ చేశారు. రెండు వారాల పాటు రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. ప్రజల అభిప్రాయం తీసుకుంటారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తారు. ప్రజలకు గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడా తెలియచేస్తూ ఐదు ప్రశ్నలతో ప్రజాభిప్రాయసేకరణ చేస్తారు.

ప్రతి ఇంటికి వెళ్ళినపుడు వారి అనుమతితో జగన్ ఫోటో ఉన్న స్టిక్కర్ కూడా అందిస్తున్నారు. వారికి నచ్చితే స్టిక్కర్ గోడకు అంటించుకోవచ్చు. అంటించమంటే వాలంటీర్లే అంటిస్తారు. అదే విధంగా సెల్ ఫోన్ పై కూడా అంటించే స్టిక్కర్ ఇస్తున్నారు కోటి 60 లక్షల ఇళ్ల దగ్గరకు వెళ్లి ప్రజల అభిప్రాయం తీసుకుంటారు. ఏప్రిల్ 7 నుంచి ఒక సమూహంగా పీపుల్స్ సర్వే జరుగుతుందని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గృహసారధులు కోటి 60 లక్షల మంది ఇళ్లకు వెళ్లి ప్రజలతో మాట్లాడతారని, ఇదొక వినూత్న కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రజల మద్దతు కొరడమే ప్రధాన అజెండాగా కార్యక్రమం జరుగుతుందని వివరించారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే పేరుతో ఈ కార్యక్రమం జరుగుతుందని, అన్ని ఇళ్లకు వెళ్లి గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య తేడా ఆడిగి తెలుసు కుంటారని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఎక్కడా లేని విధంగా కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. సమానత్వం దిశగా అడుగులు వెయ్యడంలో సీఎం జగన్ నాలుగేళ్లు పూర్తి చేసుకున్నారని సజ్జల అన్నారు. సంతృప్తి చెందితేనే ఆశీస్సులు ఇవ్వండి అని సీఎం జగన్ అడుగుతున్నారని, మా నమ్మకం, నువ్వే జగన్ అనే నినాదం ప్రజల్లోంచి వచ్చింది. ప్రజలు ఇచ్చిందేనని సజ్జల వెల్లడించారు. ఈ ఏడాది సంక్షేమ క్యాలెండర్ ఇప్పటికే జగన్ ప్రకటించారని, భవిష్యత్ లో కూడా ఇంతకు మంచిన సంక్షేమం ఉండబోతోందని ఆయన వెల్లడించారు. జగనన్నే.. మా భవిష్యత్ కు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉండబోతోందని ఆశిస్తున్నామని చెప్పారు. ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాన్ని జనం దగ్గరకి తీసుకుని నేతలు వెళతారని, గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వానికి మధ్య తేడా గుర్తించే విధంగా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జగన్ పాలన కి సంబంధించి ఐదు ప్రశ్నలు ఉంటాయని, పాలనపై అభిప్రాయం 82960 82960 నంబర్ కు తెలియచేయాలని సూచించారు. ఇంటి యజమాని అనుమతితో ఇంటికి జగన్ స్టిక్కర్ అంటిస్తారని, సెల్ ఫోన్ కు కూడా స్టిక్కర్ వేసుకోవచ్చు. ఇదంతా ప్రజల ఇష్ట ప్రకారం జరుగుతుందన్నారు. జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం గురించి ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీలు అయోధ్య రామిరెడ్డి, సంజీవ్ కుమార్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌లు వివరించారు. దేశ చరిత్రలోనే తొలిసారి పార్టీ కార్యకర్తలతో కోటి 80 లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమాన్ని తీసుకెళుతున్నామన్నారు మంత్రి బొత్స సత్యనారాయణ. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం జగన్ ఆలోచనలు ఎలా అమలయ్యాయో ప్రజలతో వివరిస్తామన్నారు. పార్టీ కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది, ఈ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి వివరిస్తారన్నారు.

# 7 లక్షల సైనికులతో జగనన్నే మా భవిష్యత్తు

**విజయవాడ:**

అధికార వైసీపీ మరో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టబోతుంది. ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేసింది. 7 లక్షల మంది సైనికులతో ప్రతి ఇంటికీ 'జగనన్నే మా భవిష్యత్తు' అంటూ ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పట్టణాలు మొదలు మారుమూల గ్రామంలో ఉన్న ప్రజల వద్దకు వెళ్తారు. జగనన్న సారథ్యంలోని వై స్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి వివరించేందుకు తలపెట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమమే 'జగనన్నే మా భవిష్యత్తు'. 'మా నమ్మకం నువ్వే జగన్'. క్షేత్రస్థాయిలోని ప్రతి ఇంటికి వెళ్లి చేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ 7 లక్షల మంది కార్యకర్తలతో సైన్యాన్ని నియమించింది. ప్రతి గ్రామ సచివాలయానికి ముగ్గురు చొప్పున కన్వీనర్లు.. ప్రతి 50 ఇళ్లకు ఇద్దరు చొప్పున గృహ సారథులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 7 వ తేదీన ప్రారంభిస్తారు. ఏప్రిల్ 20 వ తేదీ వరకూ అంటే 14 రోజుల పాటు కొనసాగుతుంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తల నేతృత్వంలో 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని 1.6 కోట్ల ఇళ్ల వద్దకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు వెళ్లి ప్రజలతో మాట్లాడనున్నారు. గత ప్రభుత్వానికి.. ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను వివరించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ, అభివృద్ధి ఫలాలను వివరించనున్నారు. 'పీపుల్స్ సర్వే'లో భాగంగా ప్రతి ఇంట్లోనూ పౌరులను ఐదు ప్రశ్నలు అడిగి.. వారు చెప్పిన సమాధానాలను 'ప్రజా మద్దతు పుస్తకం'లో నమోదు చేసి రశీదు ఇస్తారు. ఆ తర్వాత జగన్ సర్కారుకు మద్దతు తెలిపేందుకు అంగీకరించిన వారితో 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని ఆ కుటుంబ సభ్యులను గృహ సారథులు విజ్ఞప్తి చేస్తారు. ఇలా మిస్డ్‌కాల్ ఇచ్చిన ఒక్క నిమిషంలోగా వారికి సీఎం జగన్ సందేశంతో కూడిన ఐవీఆర్ఎస్ కాల్ వస్తుంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ పట్ల ప్రజల అభిప్రాయాన్ని, వారి సంతృప్తిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వైసీపీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రజల అంచనాలకు అనుగుణంగా పార్టీ అజెండాను రూపొందించుకుని పనిచేయాలనే దిశగా ముందుకెళ్తోంది. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా వాడవాడలా ప్లకార్డ్ ప్రదర్శనా క్యార్యక్రమం జరుగుతోందని ఆ పార్టీ నేతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలతో సంతృప్తి చెందిన వారికి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించి, వారితో స్వచ్ఛందంగా ప్లకార్డు ప్రదర్శించి ప్రజలు మద్ధతుతును సమీకరించి వాటి ప్రచారాన్ని నిర్వహిస్తోంది.

# ఆంధ్రా సరిహద్దులో మరో వివాదం

**విజయనగరం:**

డిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య సరికొద్ద సరిహద్దు వివాదం మొలకెత్తింది. అయితే ఈ వివాదానికి కేంద్రం రాజకీయమే కారణమన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ చేసిన ఒక ప్రకటన ఈ వివాదానికి కారణమన్న ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య కోరాపుట్ జిల్లాలో ఉన్న కోటియా అనే ప్రాంతంనుంచి ఏపీ పోలీసులు వైదొల గాలంటూ చేసిన ప్రకటన ఈ సరికొత్త సరిమద్దు వివాదానికి కారణమైంది. కోటియా ప్రాంతంలోని 21 గ్రామాల నుంచి ఏపీ పోలీసులు వెనక్కు వెళ్లాలని ప్రధాన్ ఒడిశా అవతరణ దినోత్సవం వేదికగా ఒక ప్రకటన చేశారు. ప్రస్తుతం ఈ ప్రకటనే సరికొత్త వివాదానికి కారణమైంది. వాస్తవానికి సరిహద్దు వివాదం సుప్రీం కోర్టులో ఉండగా సరిగ్గా ఒడిశా అవతరణ దినోత్సవం నాడు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వివాదాస్పద ప్రకటన చేశారు. ఇది రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. సహజంగానే ప్రదాన్ ప్రకటనను బీజేపీ ఒడిశా శాఖ సమర్ధించింది. అదే సమయంలో ప్రధాన్ వ్యాఖ్యలను అధికార బీజు జనతాదళ్ ఖండించింది. దీంతో బిజూ జనతాదళ్, బీజేపీల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరుగుతోంది. బిజూ జనతా దళ్ నాయకురాలు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి ప్రమీలా మల్లిక్ ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలంటూ ఎన్.డి.ఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది సుప్రీం కోర్టు విచారణలో ఉండగా కేంద్ర మంత్రి దీని గురించి వ్యాఖ్యానించవచ్చా, ఈ విధంగా వ్యాఖ్యానించడం కోర్టు ధిక్కరణ కిందకు రాదా అన్న చర్చ మొదలైంది. రెండు రాష్ట్రాలు చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలంటూ కొద్ది కాలం కిందట కేంద్ర మంత్రి ధర్మేంద్ర పధాన్ స్వయంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకూ లేఖ రాశారు. ఇంతలోనే ఈ విషయంలో ఆయన వివాదాస్పద ప్రకటన చేయడం రాజకీయ లబ్ధి కోసమేనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేడీని ఇరకాటంలో పెట్టడమే లక్ష్యంగా ఆయనీ వ్యాఖ్యలు చేసినట్లు పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కోరాపుట్ జిల్లా గత ఇరవై ఏళ్లుగా బీజేడీ ఓటు బ్యాంకుగా, పటిష్ఠమైన కంచుకోటగా ఉంది. ఇప్పుడు ఈ జిల్లాపై బీజేపీ కన్ను వేసింది. దేశవ్యాప్తంగా ఆదివాసీ లేక గిరిజన ప్రాంతాలను చేజిక్కించుకోవడంలో భాగంగా కేంద్రంలోని పాలక బీజేపీ ప్రభుత్వం ఒడిశాలో కూడా ఆదివాసీల అభివృద్ధికి, సంక్షేమానికి అనేక పథకాలను, కార్యక్రమాలను చేపట్టినప్పటికీ, ఒడిశా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పోటీగా స్వయంగా కొన్ని పథకాలను ప్రారంభించి, విజయవంతంగా అమలు చేస్తోంది. దీంతో నవీన్ పట్నాయక్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టి పబ్బం గడుపుకోవాలనే ఉద్దేశంతోనే ప్రధాన్ సరిహద్దు ఉరుములేని పిడుగులా సరిహద్దు వివాదానికి తెరతీశారని అంటున్నారు.

# జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం

**నందికొట్కూరు**

జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నందికొట్కూరు ఎమ్మెల్యే తూగుర్ అర్థర్ గృహ సారథులతో కలిసి 18 వ వార్డులో ప్రతి ఒక్క కుటుంబాన్నికి జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను వివరిస్తూ,నాడు- నేడు పాలనలో వ్యత్యాసాన్ని ప్రతి కుటుంబానికి విడమరచి విపులంగా తెలియజేస్తూ ప్రభుత్వం వల్ల పొందుతున్న ప్రయోజనాలు అభిప్రాయాలను సేకరిస్తూ జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లకు వారి సెల్లకు అంటించి మిస్డ్ కాల్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మా భవిష్యత్తు నువ్వే మా ఆశయం ఆశ అనే కార్యక్రమం పై ప్రెస్ మీట్ అనంతరం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 14 రోజులపాటు జగనన్న భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కుటుంబానికి గృహ సారధులు కన్వీనర్లు జగనన్న ఆశయం, ఆకాంక్ష జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం అనే కార్యక్రమలో వివరించాలని తెలియజేయడంతో 18 వ వార్డులో ఉండవల్లి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో 14 గడపలను సందర్శించి కీలకమైన 5 ప్రశ్నలను అడుగగా వార్డులోని కుటుంబాల సమాధానం అతి



ఉత్సాహంగా తెలియజేయడన్ని ఎమ్మెల్యే ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఆది అబ్దుల్ సుకూర్ కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్ దేశెట్టి సుమలత నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉషనయ్య సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరి పురుషోత్తమ రెడ్డి వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు వెంకటరమణ పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ భాగమతి సర్పంచ్ రత్నం కొన్నివేల సర్పంచి కొంగన నవీన్ వైసిపి నాయకులు తమ్మడపల్లి విక్టర్ పోలీస్ అధికారి పెరుమాళ్ల జాను ఆర్టి శీను వెంకటస్వామి వలి భాషా ప్రవీణ్ కుమార్ బ్రాహ్మణ కొట్కూరు ఉదయ్ కిరణ్ రెడ్డి ఇతర వైసిపి నాయకులు కార్యకర్తలు సచివాల కన్వీనర్లు గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరో..దెబ్బకు... విద్యార్థుల బలి

**వరంగల్:**

తెలంగాణలో పదో తరగతి ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారం పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. బీఆర్ఎస్, బీజేపీల మధ్య రాజకీయ యుద్ధానికి ఈ లీకేజీ మరో అస్త్రంగా మారింది. అయితే ఇప్పటికే 30 లక్షల మంది నిరుద్యోగ యువత భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మార్చిన, టీఎస్పీఎస్సీ లీకుల బాగోతానికి తోడు ఇప్పుడు ఈ పదో తరగతి ప్రశ్న పత్రాల లీకేజీ పరీక్ష ఇంకెంత మంది చిన్నారుల భవిష్యత్ ను ప్రశ్నార్ధకం చేస్తుందో అనే ఆందోళన తల్లి తండ్రులలో వ్యక్త మవుతోంది. ముఖ్యంగా హిందీ పేపర్ లీకేజికి నువ్వే కారణమంటూ అభం శుభం తెలియని ఓ విద్యార్థిని ఏకంగా ఐదేళ్ళ పాటు డిబార్ చేసిన అధికారుల నిర్ణయం ఇటు విద్యార్థులు, అటు తల్లి తండ్రులను కూడా తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇక విషయంలోకి వస్తే అసల్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం మేరకు, హనుమకొండ జిల్లాలోని కమలాపూర్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో పరీక్ష రాస్తున్న ఒక విద్యార్థిని లీకేజీకి కారణం అని ఆరోపిస్తూ ఎగ్జామ్ హాల్ నుంచి బయటికి పంపించేశారు. ఎగ్జామ్ రాస్తుండగా అధికారులు వచ్చి, డీబార్ అయ్యావని చెప్పి హాల్ టికెట్ తీసుకున్నారని విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తాను పరీక్ష రాస్తుండగా వేరే సర్ తో పిలిపించి, తన హాల్ టికెట్ తీసుకుని బయటికెళ్లమని డీఈవో సర్ చెప్పారని విద్యార్థి తెలిపాడు. అప్పుడే తనను డీఈవో సర్ సంతకం చేయమన్నారని, అక్కడ అందరూ ఉండడంతో భయపడి సంతకం చేశానని చెప్పాడు. ఎందుకు సైన్ చేయించుకుంటున్నారని అడిగితే.. నీ వల్లే పేపర్ లీకైందని, వైరల్ అయిందని చెప్పినట్టు విద్యార్థి తెలియజేశాడు. తనను ఐదు సంవత్సరాలు డిబార్ చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఏప్రిల్ 4న హిందీ ఎగ్జామ్ జరుగుతుండగా ఓ వ్యక్తి తనను పిలిచి, తన పేపర్ ఇవ్వమని బెదిరించాడని, అయినా తాను ఇవ్వలేదన్నాడు. ఆ వ్యక్తి కాసేపయ్యాక సడెనాగా వచ్చి కిటికీలోనుంచి చేయి పెట్టి తన పేపర్ గుంజుకుని, ఫొటోలు తీసుకున్నాడని తెలిపాడు. ఆ తర్వాత ఏమైందో కూడా తనకు తెలియని చెప్పాడు. అసలు ఆ వ్యక్తి ఎవరో కూడా తనకు తెలియదని చెప్పాడు. ఈ రోజు జరిగిన ఇంగ్లీష్ ఎగ్జామ్ రాయలేదని, ఆ విద్యార్థి వాపోయాడు. జీవితంలో చేయని తప్పుకు శిక్షను అనుభవిస్తున్నానని, ఈ రోజు జరిగిన ఎగ్జామ్ మినహాయిస్తే.. సప్లిమెంటరీలోనైనా ఎగ్జామ్ రాస్తానని, తనపై విధించిన డిబార్ తీసేయాలని కోరాడు. తన హాల్ టికెట్ తనకు ఇవ్వాలని, మిగతా ఎగ్జామ్స్ రాసేందుకు పర్మిషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశాడు. మరో వంక విద్యార్థి తల్లి ఇప్పటి వరకూ తన కొడుకుపై ఎలాంటి రిమార్కు రాలేదని చెప్పారు. ఒకబ్బాయి వచ్చి తన కొడుకును చంపుతా, పొడుస్తానంటూ బెదిరించాడని ఆమె తెలిపారు. ఎవరికైనా చెబితే చంపుతానన్నాడని చెప్పారు. తమ క్కూడా ముందుగా చెప్పలేదని, ఈ రోజు ఇంగ్లీష్ ఎగ్జామ్ రాయనివ్వలేదని, ఎవరో చేసిన పనికి తన కొడుకును బలిపశువును చేయొద్దని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాము తప్పు చేసే మనుషులం కాదన్న ఆమె.. తన కొడుకు బంగారు భవిష్యత్తును ఆగం చేయకండంటూ వేడుకున్నారు. తెలియక భయపడి సంతకం పెట్టాడని, హాల్ టికెట్ ఇచ్చి రేపట్నుంచి ఎగ్జామ్ కు అనుమతించండి అని ఆమె కోరారు. నిజానికి, పదవ తరగతి ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో అటు విద్యా శాఖ అధికారులు, ఇటు విచారణ చేస్తున్న పోలీసు యంత్రాంగం వ్యవహారం చూస్తే గుడ్డెద్దు చేలో పడినట్లు ఉందని పరీక్ష నిర్వహణలో అనుభవం ఉన్న రిటైర్డ్ అధికారులు, ఉపాధ్యాయులు అంటున్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారాలు ఎవరికీ కొంచెం కూడా క్లారిటీ లేనట్లే ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హిందీ పేపర్ లీక్ కాలేదని స్వయంగా విద్యాశాఖ మంత్రి ప్రకటించిన తర్వాత, అర్ధరాత్రి బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ను అరెస్ట్ చేయడంతో కథ మారిపోయింది. పేపర్ లీక్ గురించి తెర వెనక ఏమి జరుగుతుందో మంత్రి గారికి కూడా తెలియదా? తెలియకుండానే ఆమె హిందీ పేపర్ లీక్ కాలేదని ప్రకటించారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదెలా ఉన్నా, ఎవరో ఆగంతకుడు పరీక్ష కేంద్రలోకి సెల్ ఫోన్ తో వచ్చి విద్యార్ధి నుంచి ప్రశ్న పత్రం బలవంతంగా తీసుకుని, ఫోన్ లో ఫోటోలు తీసుకున్నాడంటే, అందుకు బాధ్యత విదార్ధిది అవుతుందా? ఒక వేళ ఆ విద్యార్థి,ఆ అగంతకునికి ముందే బేరం కుదుర్చుకుని సహకరించాడని అనుకున్నా, ఆగంతకుడు పరీక్ష కేంద్రంలోకి ఎలా వచ్చారు? అందుకు ఎవరు సహకరించారు? ఎవరు బాధ్యత వహించాలి,అనే ప్రశ్న కు ఎవరు సమాధానం చెపుతారు?

# కుటుంబ పాలనే... కమలం...అస్త్రం

**హైదరాబాద్:**

లంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ వేటికవి ఎన్నికల వ్యూహంతో ముందుకు సాగుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ తెర చాటు వ్యూహరచన చేస్తుంటే, మరో 'ముఖ్య' నేత మంత్రి కేటీఆర్ క్షేత్ర స్థాయిలో ముందుండి యుద్ధానికి సేనలను సిద్ధం చేస్తున్నారు. హరీష్ రావు వంటి ఇతర ముఖ్య నేతలను ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే వాడుకుంటూ కేటీఅర్ ఒంటి చేత్తో చక్రం తిప్పుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్ళను ముఖ్యంగా ముఖ్యమంత్రి కుటుంబం లక్ష్యంగా ఒకదాని వెంట ఒకటిగా వెంటపడుతున్నఅవినీతి ఆరోపణలను తిప్పి కొడుతూ కేటీఆర్ ముందుకు సాగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీపై పదునైన అస్త్రాలను సంధిస్తున్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీని ఉద్దేశించి కేటీఆర్ చేస్తున్న విమర్శలు, ప్రయోగిస్తున్న భాష రోజు రోజుకు రాటు తేలుతోందన్న విమర్శలూ, ప్రశంసలూ కూడా వినవస్తున్నాయి. భాష విషయంలో కేటీఆర్ కంటే కేసీఆరే కొంత నయం అనిపిస్తున్నారని బీజేపీ కార్యదర్శి ప్రకాశ్ రెడ్డి అన్నారంటే, కేటీఆర్ భాషాప్రయోగంలో ఎంతగా రాటుదేలారో అవగతమౌతుంది. మరో వంక కాంగ్రెస్ పార్టీలో పాదయాత్రలు, అంతర్గత పంచాయతీలు సమాంతరంగా సాగుతున్నాయి. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీనియర్ నాయకుల మధ్య సయోధ్య కుదిరినట్లే కుదిరి అంతలోనే మాయమై పోతోంది. దీంతో కాంగ్రెస్ పార్టీ రేసులో ఉందా లేదా అన్నది అంతు చిక్కని ప్రశ్నగా ఉందని పరిశీలకులు అంటున్నారు. అయినా, నాయకుల తీరు ఎలా ఉన్నా, కాంగ్రెస్ పార్టీకి ఉన్న సంస్థాగత బలం, ఓటు బ్యాంకు ఆ పార్టీకి శ్రీరామా రక్షగా పనిచేస్తుందని అంటున్నారు. మరోవంక అంతిమ ఫలితాలు ఎలా ఉంటాయి అనేది పక్కన పెడితే, బీజేపీ మాత్రం బీఆర్ఎస్ కు ప్రధాన ప్రత్యర్ధిగా నిలిచేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా క్షేత్ర స్థాయిలో ఎన్నికల సన్నాహాలు సాగిస్తూ, మరో వంక అధికార పార్టీని ఆర్థిక అవకతవకల, అవినీతి కేసుల ఉచ్చులో అష్ట దిగ్బంధనం చేసేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోందని పరిశీలకులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి కల్వకుట్ల చంద్రశేఖర రావు కుటుంబ పాలన, కుటుంబ అవినీతిని ప్రధాన ఎజెండాగా చేసుకుని పావులు కదుపుతోందని అంటున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ముఖ్యమంత్రి కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుట్ల కవితను, టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ కేసులో ముఖ్యమంత్రి కుమారుడు, మంత్రి కల్వకుట్ల తాక రామా రావును ముద్దాయిలుగా చూపించి, వారి ఇమేజ్ ని డ్యామేజి చేసేందుకు శత విధాల ప్రయత్నిస్తోంది. ఇక ఇప్పుడు తాజాగా, ప్రముఖ జర్నలిస్టు రాజ్దీప్ సర్దేశాయ్ బయట పెట్టిన రహస్యం నేరుగా ముఖ్యమంత్రిని టార్గెట్ చేసేందుకు, సిద్ధం చేసుకున్న అస్త్రంగా భావిస్తున్నారు. ఇదలా ఉంటే బీజేపీ... బీఆర్ఎస్ ను టార్గెట్ చేస్తుంది అనేందుకు ఆధారమా అనేట్లుగా, బీజేపీ సీనియర్ నాయకుడు కేంద్ర మంత్రి, కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ ను బ్రహ్మ దేవుడు కూడా కాపాడలేడని చేసిన వ్యాఖ్య రాజకీయవర్గాల్లో సంచలనంగామారింది.

# కోమటిరెడ్డి అడుగులు ఎటూ..

**నల్గొండ:**

కాంగ్రెస్ సీనియర్ నేత ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని పొలిటికల్ సర్కిల్‌లో ఓ వార్త వైరల్‌గా మారింది. ఆయన కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేసారని కూడా ప్రచారం జరిగింది. ఆయన వేరే పార్టీ పెట్టబోతున్నారంటూ పుకార్లు వినిపించాయి. దీంతో ఉదయం కాంగ్రెస్ పార్టీలో కాసేపు కలకలం రేగింది. ఇది జరిగిన కాసేపటికే కోమటిరెడ్డి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. తనది కాంగ్రెస్ రక్తమని.. పార్టీ మార్పు వార్తలను ఖండించారు. భువనగిరి పార్లమెంట్ నుంచి ఎన్నికైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మొదటి నుంచి ఇలాంటి ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. తన తమ్ముడు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారినప్పుడు కూడా ఈయన బీజేపీలోకి వెళ్తున్నారని ప్రచారం నడిచింది. అయితి అదంతా బోగస్ అని అప్పట్లో వివరణ ఇచ్చారు వెంకట్‌రెడ్డి. మళ్లీ ఇన్ని రోజులు తర్వాత మళ్లీ పార్టీ మారుతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. ఈసారి ఏకంగా ఆయనో పార్టీ పెట్టబోతున్నారని కూడా జత చేసి మరీ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ పెడుతున్నట్టు ప్రత్యర్థులు, గిట్టని వారు చేస్తున్న ప్రచారంగా కోమటిరెడ్డి వివరణ ఇస్తున్నారు. ఇలాంటి వార్తలు నమ్మొద్దని విజ్ఞప్తి కూడా చేస్తున్నారు. మీడియా సంస్థలు ఫేక్ న్యూస్ ప్రచారం చేయడం కరెక్ట్ కాదని సూచించారు. ఎలాంటి నిర్ణయం



తీసుకున్నా తాను అధికారికంగా ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెబుతానన్నారు. ఇప్పటి వరకు తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నానంటూ కూడా ప్రచారం చేస్తున్నారని ఇది కూడా తప్పని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. ఈ మధ్య రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ గాంధీ భవన్‌లో చేపట్టిన దీక్షలో పాల్గొన్నట్టు చేప్పారు. భువనగిరి నియోజకవర్గంలో కూడా చాలా కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్టు వివరించారు. తన ముందు ఎలాంటి ఆప్షన్స్ లేవని...తనది కాంగ్రెస్ రక్తమని చెప్పుకొచ్చారు కోమటిరెడ్డి. బీజేపీ నుంచి కూడా ఎలాంటి ఆఫర్లు లేవన్నారు. కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పాల్సిన అవసరం తనకు లేదన్నారు. కొత్త పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు ప్రచారం చేయకండని రిక్వస్ట్ చేశారు. కాంగ్రెస్ అంటేనే బ్రాండ్ అని.. తాను పార్టీ మారతాననేది ఊహాగానమేనన్నారు. పార్టీ మారుతున్నట్టు ప్రచారం చేయడం ఇప్పుడే కొత్త కాదన్నారు కోమిటిరెడ్డి. గతంలోనూ ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేశారని గుర్తు చేశారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేసి కొందరు లబ్ధి పొందాలని అనుకోవడం హుందాతనం అనిపించుకోదని హితవుపలికారు. కాంగ్రెస్‌లో 35 ఏళ్లుగా పని చేస్తున్నానని... తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. పార్టీ మార్పుపై ఎప్పటికప్పుడు కోమటి రెడ్డి వివరణ ఇస్తూనే వస్తున్నారు. అయినా ఈ వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే రాజకీయ లబ్ధి కోసం ప్రత్యర్థులే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నారని కోమటిరెడ్డి గట్టిగా నమ్ముతున్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## బస్సులో మంటలు

**సికింద్రాబాద్**

సికింద్రాబాద్ బేగంపేట్ లో ఏసీ బస్సులో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.. తెలంగాణ ఆర్టీసీకి చెందిన శంషాబాద్ నుంచి జేబీఎస్ కు వెళ్లే ఎయిర్పోర్ట్ బస్సులో ఒక్కసారిగా బస్సు పై భాగం లోని ఏసీ నుంచి మంటలు ఎగిసిపడ్డాయి.. విషయం గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును పక్కకు నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది.. వాహనదారుల సమాచారంతో అక్కడకు చేరుకున్న అగ్నిమాప సిబ్బంది వెంటనే మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.. ప్రమాదానికి కారణం ఏసీలో షార్ట్ సర్క్యూట్ అని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు

## బంగారం దొంగతనం కేసులో ఇంటిదొంగ అరెస్టు

**కొవ్వూరు**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో శాంతి లాల్ జైన్ తాకట్టు షాపులో జరిగిన నాలుగున్నర కేజీల బంగారం దొంగతనం కేసులో షాపులో పనిచేస్తున్న గుమస్తా రామును పోలీసులు అరెస్ట్ చేసారు. కేసు వివరాలు అడిషనల్ ఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. దొంగిలించిన బంగారం విలువ సుమారు కోటి పది లక్షలు వుంటుంది. సదరు బంగారం స్వాధీనం అయింది.

## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు

**హైదరాబాద్**

ప్రశ్నాపత్రాలను లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని గాంధీ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఓటేసి గెలిపించిన ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఏం చేశారు. కిషన్ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదు... సికింద్రాబాద్ లో చర్చకు వస్తావా అని అడిగారు.

ముషీరాబాద్ ఎమ్మెల్యే గా పనిచేసి నేడు రాజ్యసభ సభ్యుడిగా ఉన్న లక్ష్మణ్ ఏం అభివృద్ధి చేశారు. ప్రభుత్వంపై విమర్శలు మాని అభివృద్ధి పై పోటీ పడండని బీజేపీ నేతలకు మంత్రి తలసాని సవాల్ విసిరారు.

## వైకాపా భేటీ రసాభసా

**ఏలూరు**

జగనన్న మా భవిష్యత్తు పోస్టర్ విడుదల చేసే క్రమంలోఅధికార పార్టీ .వైసీపీ లో అంతర్గత విబేధాలు బయటపడ్డాయి. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఎదురుగానే వర్గ విబేధాలు భగ్గుమన్నాయి. పోలవరం మండల కేంద్రం శుక్రవారం జరిగిన జగనన్న, మా భవిష్యత్ కార్యక్రమము రసా భసా గా సాగింది. బూతు పురాణాలతో కుర్చీలతో బహిరంగ గానే అధికార పార్టీ నాయకులు ఒకరికొకరు తిట్టుకున్నారు.

## అధికార లాంఛనాలతో నేవి కమాండో అంత్యక్రియలు

**విజయనగరం**

హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన నేవి కమాండో చందక గోవింద్ పార్థివ దేహం అయన స్వగ్రామం చీపురుపల్లి మండలం పర్లకు చేరుకుంది. విశాఖ లోని ఐ.ఎన్.ఎస్ కర్ణ లో నేవి అధికారులు నివాళులర్పించి అనంతరం స్వగ్రామానికి తరలించారుర. గరివిడి మండలం పెనుబర్తి గ్రామం నుండి 20 కి.మీ మేర ర్యాలీగా గోవింద్ పార్థీవదేహం తీసుకువచ్చారు. చిన్న వయసులోనే తమను వదిలేసి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడంటూ తల్లి చందక లక్ష్మి కన్నీటి పర్యంతమయింది. ప్రభుత్వ లాంఛనాలు ప్రకారం అంత్యక్రియలు చేపట్టారు

## కాకినాడలో బీజేపీ అవిర్భావ దినోత్సవం

**కాకినాడ**

ఎన్నికల్లో కేంద్రంలోను, రాష్ట్రంలోను బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీశ్రేణులు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణరాజు, మేధా వుల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా? ముత్తా నవీన్ లు పిలుపునిచ్చారు. కాకినాడ బోట్ క్లబ్ వద్దగల కృషి భవన్ లో కాకినాడ రూరల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రూరల్ నియోజకవర్గం కన్వీనర్ రాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా? ముత్తా నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావులు అతిధులు గా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత దేశ ప్రధాని నరేంద్రమోడీ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశ్యించి ప్రసంగించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపతాలకు పుష్పాంజలిని ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వేటుకూరి సూర్యనారాయణరాజు, చిలుకూరి రామ్ కుమార్, డా॥ ముత్తా నవీన్, రంబాల వెంకటేశ్వరరావులు మీడియాతో మాట్లాడారు.

# జనసేనకు నిరాశే మిగిలిందా

**విజయవాడ:**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడు రోజులు ఢిల్లీలోనే ఉన్నారు. ఆయన బీజేపీ పెద్దలను కలవాలన్న ప్రయత్నం ఫలించడం లేదు. మూడు రోజుల పాటు ఉన్నా అమిత్ షా అపాయింట్మెంట్ ఆయనకు లభించలేదు. కేవలం పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ఇన్ఛార్జి మురళీధరన్ మాత్రమే పవన్ కలవగలిగారు. అంతకు మించి ఆయన ఢిల్లీ పర్యటనలో ఎలాంటి మార్పు లేదు. ఎన్నికలు సమీపిస్తుండటం, వారాహి యాత్రను కూడా త్వరలో ప్రారంభించాల్సి రావడంతో పవన్ కల్యాణ్ ఢిల్లీ పెద్దల వద్దనే తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయి హస్తినకు వెళ్లినట్లు చెబుతున్నారు. రోడ్డు మ్యాప్ కోసం అడగేందుకని చెబుతున్నా.. టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పోటీ చేయాలన్నదే పవన్ ఆలోచన. అమిత్ షా అపాయింట్మెంట్ దొరకకపోవడంతో ఢిల్లీ నుంచి వెనుదిరిగారు. తన ఆలోచనను మాత్రం జేపీ నడ్డా, ఇన్ చార్జి మురళీధరన్ ముందు ఉంచారంటున్నారు. అయితే వారి నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడంతో ఢిల్లీ నుంచి వెనుదిరిగినట్లు సమాచారం. అమిత్ షాను కలిస్తే తప్ప క్లారిటీ రాదు. అమిత్ షా కొంత టీడీపీ పట్ల సానుకూల వైఖరితో ఉన్నారన్న సమాచారం వచ్చిన తర్వాతనే ఢిల్లీకి జనసేనాని వెళ్లినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అమిత్ షా అందుకు అంగీకరిస్తే తాను పొత్తుపై చర్చలు ప్రారంభించవచ్చన్న ఆలోచనతో ఉన్నారు. అందుకే ఓపిగ్గా ఢిల్లీలో పవన్ కల్యాణ్ మకాం వేసినట్లు సమాచారం. కానీ అమిత్ షా నుంచి కలవాలని మాత్రంపిలుపు రాకపోవడంతో పవన్ కొంత అసహనంతోనే ఉన్నారని తెలిసింది. సినిమా షూటింగ్లతో బీజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఢిల్లీ పెద్దలతో మాట్లాడి ఫైనల్ డీల్ కుదుర్చుకుందామని వెళ్లారు. కానీ మూడు రోజులు వెయిటింగ్లో ఉంచడం బీజేపీ పెద్దల ఆలోచన చెప్పకనే చెప్పినట్లు తెలుస్తోందంటున్నారు. టీడీపీతో పొత్తుకు బీజేపీ హైకమాండ్ ఇష్టంగా లేదన్న వార్తలు కూడా వెలువడుతున్నాయి. చంద్రబాబు మోదీపై వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలతో పాటు, కేంద్ర ఇంటలిజెన్స్ సర్వే ప్రకారం వైసీపీకే అధిక స్థానాలు దక్కుతాయని తేలడంతో టీడీపీని దూరంగానే ఉంచాలని వారు భావిస్తున్నట్లు సమాచారం. అందుకే పవన్ కు మూడు రోజుల పాటు అపాయింట్మెంట్ లభించలేదని చెబుతున్నారు. మరోవైపు పవన్ కల్యాణ? బీజేపీని వదులుకునేందుకు కూడా సిద్ధంగా లేరు. తనకు కేంద్ర నాయకులంటే ఇష్టమని, రాష్ట్ర నాయకులతోనే తనకు పొసగదని ఆ మధ్య పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చెప్పిన సంగతి తెలిసిందే. ఇద్దరూ కలసి రాష్ట్రంలో పనిచేయాలంటే ఢిల్లీ పెద్దల సహకారం అవసరమని పవన్ భావించి ఓపికతో మూడు రోజులు వేచి ఉన్నారని చెబుతున్నారు. అక్కడి నుంచి ఫుల్లు క్లారిటీ వచ్చిన తర్వాతనే ఇక్కడ పొత్తుల విషయంపై ముందుకు వెళ్లాలన్న యోచనలో పవన్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడు రోజుల హస్తిన పర్యటన అనుకున్నంత మేర... ఆశించినంత రీతిలో జరగలేదన్నది వాస్తవం. మరి పవన్ కల్యాణ్ తదుపరి అడుగు ఎలా పడుతుందన్నది చూడాల్సి ఉంది.

# గుడివాడలో టీడీపీ అధినేత చంద్రబాబు

**విజయవాడ:**

తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు.. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ఓ వైపు జోనల్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉత్తరాంధ్ర జోనల్ సమావేశాలు.. విశాఖపట్నం వేదికగా జరుగుతున్నాయి. ఎన్నికల వేళ.. పార్టీ శ్రేణులకు ఆయన కీలక దిశా నిర్దేశం చేస్తున్నారు. అలాగే ఏప్రిల్ 11న చంద్రబాబు.. రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. అనంతరం అంటే 12వ తేదీన ఆయన ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో పర్యటించనున్నారు. ఆ క్రమంలో 13వ తేదీన గుడివాడలో జరిగే భారీ బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొనున్నారు. అనంతరం ఎన్టీఆర్ జన్మ స్థలం నిమ్మకురు చేరుకుని.. ఆ రాత్రి ఆయన అక్కడే బస చేయనున్నారు. అ మరునాడు అంటే 14న మచిలీపట్నంలో జోనల్ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో కీలక నేతలతో ఆయన భేటీ కానున్నారు. కొడాలి నాని ఇలాకా అంటే.. గుడివాడలో చంద్రబాబు అధ్యక్షతన జరగనున్న భారీ బహిరంగ సభపైనే అందరూ దృష్టి సారించారు. తెలుగుదేశం పార్టీ ద్వారా కొడాలి నాని.. రాజకీయ అరంగేట్రం చేసి... ఆ తర్వాత జగన్ పార్టీలోకి జంప్ కొట్టి.. టీడీపీ



జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేశ్ల లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. కొడాలి నాని ఆరోపణలు శృతిమించాయి. దీంతో అతడి వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుడివాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అదీకాక.. 2019 ఎన్నికల తర్వాత గుడివాడలో చంద్రబాబు పాల్గొంటున్న తొలి సభ ఇదే కావడంతో.. ఈ సభపై అందరి ఫోకస్ పడింది. మరోవైపు గతంలో గుడివాడలో మినీ మహానాడు జరుగుతుందని అంతా భావించినా.. ఎందుకో అది కార్యరూపం దాల్చలేదు. ఇక ఇప్పుడు చంద్రబాబు గుడివాడలో భారీ బహిరంగ సభలో పాల్గొనడమే కాకుండా ఇదే సభ వేదికపై నుంచి గుడివాడ అసెంబ్లీ అభ్యర్థిని చంద్రబాబు ప్రకటించే అవకాశం ఉందన్న చర్చ తెలుగుదేశంలో జోరుగా సాగుతోంది. దీంతో ఈ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం టికెట్ ఆశావహులు రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము వర్గీయులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. నారా లోకేశ్ పాదయాత్ర యువగళం పేరుతో దూసుకుపోతోంది. నారా లోకేశ్.. తన పాదయాత్రలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థుల పేర్లను సైతం ప్రకటిస్తు ముందుకు సాగుతోన్నారు. అలాగే ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ రాయలసీమలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం తెలుగుదేశం అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు. అదే విధంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బరిలో దింపిన అభ్యర్థి పంచుమర్తి అనురాధ సునాయాసంగా గెలుపొందారు. దీంతో జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత.. ఇటు సైకిల్ పార్టీపై ప్రజల్లో ఆదరణ ఉందని పక్కాగా స్పష్టమైంది. ఇటువంటి పరిస్థితుల్లో మరికొద్దిగా కష్టపడితే.. కొడాలి నాని కంచుకోటను బద్దలు కొట్టడం ఖాయమన్న భావన తెలుగుదేశంలో బలంగా వ్యక్తమౌతోంది.

# మోడీ టూర్ రోజునే మహాధర్నాలు

**హైదరాబాద్:**

ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు వచ్చిన రోజునే నిరసనలు హోరెత్తించాలని బీఆర్ఎస్ నిర్ణయిం చుకుంది. సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 8వ తేదీన సింగరేణి ప్రాంతాల్లో బీఆర్ఎస్ మహా ధర్నాలు చేపట్టనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుని చ్చారు. మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, రామగుండం ఏరియాల్లో మహా ధర్నాలు చేపట్టాలని పిలుపుని చ్చారు. సింగరేణిని ప్రయివేటీకరిం చబోమని రామగుండంలో ప్రధాని మోదీ మాట ఇచ్చి తప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. లాభాల్లో ఉన్న సిగరేణిని ప్రయివేటీకరించాల్సిన అవసరం ఏమొచ్చింది? అని ప్రశ్నించారు. వేలం లేకుండా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్న సీఎం కేసీఆర్ సంకల్పాన్ని దెబ్బతీసేందుకే కేంద్రం కుట్ర చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణకు సింగరేణి ఓ ఆర్థిక, సామాజిక జీవనాడి లాంటిందని పేర్కొన్నారు. సింగరేణి ప్రయివేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తాం.. మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్రమోడి ఈ నెల ఎనిమిదో తేదిన హైదరాబాద్ కు రానున్నారు.. ఈ సందర్భంగా ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేయనున్నారు. అదే రోజున బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలకు బిఆర్ఎస్ పార్టీ పిలుపు ఇచ్చింది . తెలంగాణలో బొగ్గు గనుల ప్రైవేటీకరణ సాధ్యం కాదని కేంద్రం చెబుతోంది. బొగ్గు గనుల్లో కేంద్రానికి 49 శాతం వాటా మాత్రమే ఉందని చెబుతున్నారు. మెజార్టీ వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని కేంద్రం ఎలా ప్రైవేటీకరణ చేస్తుందని ప్రశ్నిస్తున్నారు. సింగరేణి ప్రైవేటీకరిస్తారంటూ చాలా కాలం నుంచి కేసీఆర్తో పాటు ఇతర నేతలు ప్రచారం చేస్తున్నారని గతంలో బీజేపీ ప్రకటన చేసింది. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని చాలా సార్లు ప్రకటించారు. సింగరేణిలో 51 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వానిదే. కేంద్రం వాటా కేవలం 49 శాతం మాత్రమే. ప్రైవేటీకరణ చేసే అధికారం కేంద్రానికి ఉండదు. మెజార్టీ వాటా రాష్ట్రానిదైతే కేంద్రం ఎలా విక్రయిస్తుంది?. బొగ్గు గనులపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి కొందరు రెచ్చగొడుతున్నారు. పదే పదే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని గతలో మోదీ ఆరోపించారు. తెలంగాణలోని కోల్ బ్లాకులను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. అయితే తెలంగాణలో ఉన్న ఈ కోల్ బ్లాకులను తమకే అప్పగించాలని సింగరేణి సంస్థ చేసిన విజ్ఞప్తిని తిరస్కరించారు. కళ్యాణ ఖని బ్లాక్ -6, కోయగూడెం బ్లాక్ -శ్రీశ్రీశ్రీ, సత్తుపల్లి బ్లాక్ -శ్రీశ్రీశ్రీ, పల్లి శ్రావణ్ పల్లి కోల్ బ్లాకులను విక్రయించేందుకు బహిరంగ టెండర్ పిలిచారు. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్ 1957 ప్రకారం కోల్ మైన్స్ బ్లాక్ లోను బహిరంగ టెండర్ ద్వారా విక్రయించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అయితే ఆ బొగ్గు గనులను వేలం వేయడం అంటే సింగరేణిని ప్రైవేటీకరణ చేయడమేనని బీఆర్ఎస్ భావిస్తోంది..

## సేవాభావంతో వైద్యం అభినందనీయం

**హైదరాబాద్**

విద్య, వైద్యం పూర్తిగా డబ్బు మయం అయినా ఎస్ ఎల్ జి ఆస్పత్రి యాజమాన్యం వైద్యరంగంలో సేవా భావంతో పని చేయడం అభినందనీయమని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా నిజాంపేటలోని ఎస్ ఎల్ జి హాస్పిటల్ వారు ఏర్పాటుచేసిన గోల్డెన్ ఏజ్ హెల్త్ ప్రోగ్రాంను ఆస్పత్రి చైర్మన్ శివరామరాజు సి ఇ ఓ సోమరాజులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలను తక్కువ ధరలకే అందించడం గొప్ప విషయం అన్నారు. మానసికంగా శారీరకంగా సామాజికనీగా మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ సమాజం ఆరోగ్యవంతమైన సమాజంగా రూపుదిద్దుకుం టుందన్నారు. అనంతరం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ ప్రస్తుతం తాను ఏ పార్టీలో లేనని, కానీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి కచ్చితంగా పోటీ చేస్తానన్నారు.

## హత్య కేసులో ఇద్దరు అరెస్టు

**ఏలూరు**

ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలోని బొద్దనపల్లి మామి డితోటలో జరిగిన హత్య కేసులో నింది తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు విలేకర్ల సమావేశం నిర్వ హించి వివరాలు వెల్లడించారు. నూజివీడు డిఎస్పి ఎ.అశోక్కుమా ర్గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మైలవరానికి చెందిన నాగమణి నాలు గేళ్ల క్రితం భర్తతో విడిపోయి ఆగిరిపల్లి మండలం సీతారామపురానికి చెందిన పాలకుర్తి గోపితో సహజీవనం చేస్తుం ది.ఈ క్రమంలో బొద్దనపల్లికి చెందిన కోటేశ్వరరావుతో నాగమణి వివాహే తర సంబంధం కొనసాగిస్తుంది. వీరిద్దరి మధ్య గొడవలు రావడంతో నాగమణి తిరిగి గోపి దగ్గరికి వెళ్లిపోవాలను కుం ది. ఇందుకు కోటేశ్వరరావు ఒప్పుకోక పోవడంతో గోపి, నాగమణి పథకం ప్రకారం ఐదో తేదీ అర్ధరాత్రి మామిడి తోటలో పాకలో నిద్రిస్తున్న కోటేశ్వర రావుపై గొడ్డలితో దాడి చేశారు. దీంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి పర్యవేక్షణలో రూరల్ సిఐ ఆర్.అంకబాబు ఆధ్వర్యంలో ఆగిరి పల్లి ఎస్ఐ చంటిబాబు తన సిబ్బంది తో కలిసి నూజివీడు మండలం చెక్పో స్ట్ వద్ద నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను రిమాండ్కు తరలించ నున్నట్లు డిఎస్పి తెలిపారు.

## అంబులెన్స్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మదనపల్లె**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాషా తెలియజేశారు. నేడు మదనపల్లె రూరల్ మండలం వేంపల్లిలో రెండు 104 ఆంబులెన్స్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మి, జఖఊఅ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుపమ, ఖఊఅ డాక్టర్ శ్వేత, ఆంబులెన్స్ ఏడిఎం ప్రవీణ్, వైస్ ఎంపిపిలు డిష్ రమణ, నందినీతాజ్, సర్పంచులు ఆదెమ్మ, శరత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో ఉన్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, గర్భవతులకు వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

## పద్నాలుగు రోజులు జగనన్న మా భవిష్యత్తు

**కాకినాడ**

ఈనెల 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు జగనన్న మా భవిష్యత్తు పేరిట 14 రోజుల పాటు కార్యక్రమాలను నిర్వహిస్తున్నా. మని కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షులు, కాకినాడరూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తెలిపారు. కాకినాడ వైద్యనగర్లో గల కాకినాడ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమ వివరాలను తెలియజేసేందుకు మీడియా సమావే శం నిర్వహించారు. ఈసందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ 14వ తేదీ వరకు గత ప్రభుత్వం- మా ప్రభుత్వం పరిపాలన తీరును ప్రజలకు వివరిస్తూ క్షేత్రస్థాయిలో జగనన్న సైన్యంతో ఇంటింటా పర్యటించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏడు లక్షల గృహ సారదులుతో 21 రోజులు కార్యక్రమంలో కోటి మందిని కలవనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పేలుడులో ఒకరి దుర్మరణం

**అనంతపురం**

అనంతపురం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ రవాణా కార్యాలయం సమీపంలోని ఓ దుకాణంలో పేలుడు సంబవించి ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనాలకు పెయింటింగ్ వేసే దుకాణంలో పనిచేస్తున్న వాచ్మెన్ సతీష్ పదేళ్ల క్రితం నాటి కెమికల్ డబ్బా ఓపెన్ చేస్తుండగా ఒక్కసారిగా భారీ శబ్ధంతో పేలిపోయింది.పేలుడు దాడికి ఆ వ్యక్తి ముక్కలు ముక్కలయ్యాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

# రివెంజ్ పాలిట్రిక్స్...

**హైదరాబాద్:**

ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు హీటెక్కాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార, విపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సహజమే. అయితే అది రాజకీయ విమర్శల వరకూ పరిమితమయితే బాగుండు. కానీ ఒక పార్టీ నేతలపై మరొకరు కేసులు పెట్టేంత స్థాయికి వెళ్లిపోవడం పాలిటిక్స్ పీక్‌కు చేరుకుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుమార్తె కవితను కేసులో ఇరికించే ప్రయత్నం చేయగా, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం బండి సంజయ్‌ను టార్గెట్ చేసి ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఏ1 నిందితుడిగా పేర్కొనడం విశేషం. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకుంటూ పాలిటిక్స్‌ను రచ్చ కీడిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ విషయంలో కల్వకుంట్ల కవితను ఈడీ మూడు సార్లు ప్రశ్నించింది. మూడు సార్లు పార్టీ నేతలను కేంద్ర ప్రభుత్వం టెన్షన్ పెట్టింది. కవితను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం మూడు రోజుల పాటు సాగింది. మంత్రులంతా ఢిల్లీకి చేరుకుని కవితకు అండగా నిలబడేందుకు ప్రయత్నించారు. రాజకీయ దురుద్దేశంతో కూడిన కేసు అంటూ బీఆర్ఎస్ నేతలు బీజేపీపై విరుచుకుపడ్డారు. కవితకు ఆ స్కాంతో సంబంధం లేకపోయినా కావాలని కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో... దీనికి ప్రతిగా ఇప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఏ1 నిందితుడిగా చేర్చారు. ప్రశ్నాపత్రం బయటకు వచ్చిన తర్వాత రెండు గంటలకు సంజయ్‌కు చేరిందని పోలీసులు చెబుతున్నారు. సంజయ్ ఫోన్ నుంచి అనేక మందికి ఈ ప్రశ్నాపత్రం వెల్లడయిందని అంటున్నారు. ఈ కేసులో ప్రధాన నిందతుడు ప్రశాంత్, బండి సంజయ్‌లకు మధ్య జరిగిన ఛాటింగ్ కూడా ఇందుకు నిదర్శనమని తెలిపారు. బండి సంజయ్‌ను అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. దీనిని బీజేపీ నేతలు రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు. అసలు బండి సంజయ్‌కు పదోతరగతి ప్రశ్నాపత్రం లీకు చేయాల్సిన అవసరం ఏంటని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అర్ధరాత్రి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముందని కమలనాథులు నిలదీస్తున్నారు. ఢిల్లీ నుంచి బీజేపీ పెద్దలు కూడా సంజయ్ అరెస్ట్ ఘటనపై ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ కల్వకుంట్ల కవితపై ఈడీ కేసు నమోదు చేయగా, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బండి సంజయ్‌పై కేసు నమోదు చేసింది. రెండు పార్టీలు ప్రజల్లో వైరి పక్షాన్ని పలచన చేయడానికే కేసులు పెట్టే పనిలో ఉన్నాయన్న విమర్శలు వినపడుతున్నాయి. యువతలో తమకు వ్యతిరేకత ఉందని ప్రశ్నాపత్రం లీకేజీ కేసును సంజయ్ మెడకు చుట్టారంటూ బీజేపీ నేతలు ఆరోపిస్తుండగా, ప్రభుత్వాన్ని బద్నాం చేసి రాజకీయ లబ్ది పొందడానికి బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మండి పడుతున్నారు. ఎన్నికల ఏడాది రెండు పార్టీలు వీధిన పడ్డాయని చెబుతున్నారు. ప్రజలను తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నాలే తప్ప మరొకటి కాదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి.

# న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్యమే గెలిచింది

**హైదరాబాద్**

న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్యమే గెలిచింది.నిరుద్యోగులు, విద్యార్థులతో పాటు, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న బండి సంజయ్ కి బెయిల్ లభించడం ప్రజాస్వామ్య విజయమని బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ అన్నారు.

కోర్టు ఉత్తర్వులు బీఆర్ఎస్ సర్కార్ కు చెంప పెట్టు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ విధింపు, కేసీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రగతి భవన్ డైరెక్షన్లోనే కరీంనగర్లో బండి సంజయ్ విడుదల సందర్భంగా పోలీసులు 144 సెక్షన్ విధించారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్లో... బండి సంజయ్ బెయిల్ పై విడుదల సందర్భంగా, 144 సెక్షన్ విధించాల్సిన అవసరం ఏమొచ్చింది. జైలు నుంచి విడుదల సందర్భంగా ఎక్కడ ర్యాలీగా వస్తారోనన్న భయంతోనే 144 సెక్షన్ విధించారు. ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ పార్టీ అక్రమ కేసులతో బండి సంజయ్ ని అరెస్టు చేయించి, చివరకు బొక్క బోర్లా పడిందని అన్నారు. రేపటి ప్రధాని పర్యటనను, పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించి, సక్సెస్ చేస్తాం. రేపటి ప్రధాని సభతో బీఆర్ఎస్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అవుతుంది. కేసీఆర్ పిట్ట బెదిరింపులకు, ఉడుత ఊపులకు బీజేపీ భయపడదని అయన అన్నారు.

# ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాకినాడ**

గ్రామస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఫ్యామిలీ ఫిజీషియన్(కుటుంబ డాక్టర్) విధానాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ విధానం ద్వారా ఇంటి వద్దే వైద్య సేవలు అందుకోవచ్చని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా తెలిపారు.జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబుతో కలిసి కాకినాడ గ్రామీణ మండలం, వాకలపూడి సచివాలయం–3 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు(పీహెచ్సీ) విలేజ్ క్లినిక్లను అనుసంధానం చేసి గ్రామస్థాయిలో ప్రతి కుటుంబం ఆరోగ్య పరిస్థితిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇదివరకు పీహెచ్సీల్లో ఒక వైద్యాధికారి మాత్రమే అందుబాటులో ఉండేవారని, ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా జిల్లాలో ఉన్న 40 పీహెచ్సీల్లో రెండో వైద్యాధికారిగా 87 మంది డాక్టర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని కలెక్టరు తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా రెండో వైద్యాధికారి తమ షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఒక గ్రామంలో 104 వాహనంతో సచివాలయం దగ్గరలో ఉన్న విలేజ్ క్లినిక్ వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ వైద్య క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఈ వైద్య క్యాంపు అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా వైద్యాధికారి సందర్శించాలన్నారు. 104 వాహనంలో 75 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా 14 రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడంతో పాటు వివిధ వైద్య పరీక్షల నిర్వహణకు అవసరమైన 30 రకాల యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో భాగంగా జిల్లాలో గత అక్టోబర్ నెలలో పైలెట్ ప్రాజెక్టు కింద సుమారుగా 1.35 లక్షల మందికి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ నూతన విధానంకి సంబంధించి ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం, వ్యక్తి యొక్క ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు వైద్య అధికారి వద్ద ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కృతికా శుక్లా సూచించారు. శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి కుటుంబానికి వైద్యుడిని అందుబాటులో ఉంచడంతోపాటు ఇంటి వద్దే వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానానికి శ్రీకారం చుడడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ప్రారంభించిన నాటి నుంచి వైద్య విద్య రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి, అనేకమైన సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో వైద్యశాలను బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున వైఎస్సార్ విలేజ్ క్లినిక్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

# వరుస లీకేజీలతో... టెన్షన్.. టెన్షన్

**హైదరాబాద్:**

పేపర్ లీకేజ్.... ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్..! పబ్లిక్ సర్వీస్ కమిషన్ తో మొదలైన ఈ పర్వం... ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి పరీక్షల వరకు చేరింది. లక్షలాది మంది నిరుద్యోగులు... ప్రిపేర్ అవుతూ పరీక్షలు రాస్తున్న వేళ... లీకేజీ అంశం గందరగోళానికి తెరలేపినట్లే అయింది. ఫలితంగా కీలకమైన గ్రూప్ 1 వంటి పరీక్షలు కూడా రద్దయ్యాయి. మరికొన్ని పరీక్షలు రద్దు కావటంతో పాటు... జరగాల్సిన పరీక్షల తేదీలు కూడా మారాయి. ఈ కేసుపై సిట్ విచారణ జరుగుతుండగా... మరోవైపు రాజకీయ పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. అధికార బీఆర్ఎస్ టార్గెట్ గా బీజేపీ, కాంగ్రెస్ తో పాటు వైఎస్ఆర్టీపీ, బీఎస్పీ వంటి పార్టీలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇదే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో .. పేపర్ లీకేజ్ వ్యవహారం ప్రభావం చూపుతుందన్న చర్చ జోరందుకుంది. ఈ నేపథ్యంలో... పేపర్ లీక్ అంశం నిజంగానే ఓటర్లను ప్రభావితం చేస్తుందా..? అధికార బీఆర్ఎస్ కు గట్టి ఎదురుదెబ్బ తగలటం ఖాయమేనా..? ప్రతిపక్షాల ప్లాన్ వర్కౌట్ కాబోతుందా..? అసలు ఏం జరగబోతుందనేది టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారింది.టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసు అనేది వ్యవస్థ వైఫల్యం కాదని... ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పు అని బీఆర్ఎస్ సర్కార్ చెప్పిన సంగతి తెలిసిందే. రిక్రూట్ మెంట్ ప్రాసెస్ ను పూర్తిగా నిలిపివేసేలా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయంటూ కూడా ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓ రేంజ్ లోనే టార్గెట్ చేస్తున్నాయి. లీకేజీ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఫలితంగా రాష్ట్ర రాజకీయమంతా ప్రస్తుతం దీని చుట్టే నడుస్తోందని సింగిల్ మాటలో చెప్పొచ్చు.లీకేజ్ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని ప్రతిపక్ష పార్టీలు ప్రధానంగా ఆరోపిస్తున్నాయి. ఇంకోవైపు 'సిట్' విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. అయితే ఇదే టైంలో ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలపై కూడా ఫోకస్ చేస్తోంది సిట్. చేస్తున్న ఆరోపణలకు సంబంధించి ఆధారాలను కూడా ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓ రకంగా కేసీఆర్ సర్కార్ కు ఇది పెద్ద సమస్యగా మారిందనే చెప్పొచ్చు. ఓవైపు ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఉచ్చు బిగిస్తుండగానే... మరోవైపు పేపర్ లీకేజీ అంశం తెరపైకి రావటంతో కేసీఆర్ సర్కార్ కు గట్టి ఎదురుదెబ్బగా మారిందనే చెప్పొచ్చు.ఇక ఉద్యమ సమయంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ చెప్పినట్లు ఇప్పటికీ ప్రతిపక్షాలు గుర్తు చేస్తున్న సంగతి తెలిసిందే. సందర్భం వచ్చిన ప్రతిసారి కేసీఆర్ ను ఈ విషయంలో టార్గెట్ చేస్తూనే ఉన్నాయి ప్రతిపక్ష పార్టీలు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఉద్యోగాల హామీని మరిచిపోయారంటూ విమర్శనాస్త్రాలను ఎక్కుపెడుతున్నాయి. నిజానికి తెలంగాణ ఉద్యమ ట్యాగ్ లైనే నీళ్లు, నిధులు, నియామకాలు. అయితే రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్.... నియామకాల విషయంలో వెనకబడ్డారన్న వాదన కూడా బలంగానే ఉంది. సీన్ కట్ చేస్తే ఇదే ఏడాది తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు మరికొద్ది నెలలే టైం ఉంది. ఇలాంటి కీలక సమయంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసు తెరపైకి రావటం హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ అంశం వచ్చే ఎన్నికలను ప్రభావితం చేసి తీరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిజానికి మీడియాలో జరిగే చర్చలు, రాజకీయ నేతలు చేసే ఆరోపణలు, ప్రత్యారోపణలు వంటి అంశాలు? తెలంగాణ ఓటరును ప్రభావితం చేయటం కాస్త కష్టతరమైనదనే అంటున్నారు పలువురు విశ్లేషకులు. దీనికి 2018 ఎన్నికల ఫలితాలే ఓ ఉదాహరణ అని చెప్పుకొస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటం(నీళ్లు, నిధులు, నియమాకాల)లో కేసీఆర్ విఫలమయ్యారనే విమర్శలు పెద్ద ఎత్తన వచ్చినప్పటికీ మరోసారి ఆయనకే పట్టం కట్టారు. ఇక విద్యార్థుల కోణంలో చూస్తే... బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొలువులు ఇవ్వటంలో విఫలమైందని ఆరోపిస్తూ వస్తున్నారు. ఉస్మానియా వర్శిటీ వేదికగా పలు విద్యార్థి సంఘాలు ఐక్యవేదికగా ఏర్పడి పోరాటం చేస్తూనే ఉన్నారు. గత తొమ్మిదేళ్లుగా ఉద్యోగాలు ఇవ్వటంలో కేసీఆర్ పూర్తిగా సఫలీకృతం కాలేదని ఆరోపిస్తున్నారు. స్వరాష్ట్రంలో ఉద్యోగాలు ఇవ్వలేని కేసీఆర్ ను ఓడించి తీరాలంటూ పిలుపులు ఇస్తున్న సందర్భాలుకూడా కనిపిస్తూనే ఉన్నాయి. వర్శిటీలను పట్టించుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని బీఆర్ఎస్ సర్కార్ ను దుయ్యబడుతూనే ఉన్నారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ఒత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇలా తొమ్మిదేళ్లుగా వారు పోరాటం చేస్తున్నది ఒక ఎత్తు అయితే.... పేపర్ లీకేజ్ ఎపిసోడ్ తో మరో టర్న్ తీసుకున్నట్లు అయింది. వారికి గతంలో పెద్దగా మద్దతు ఇవ్వని ప్రతిపక్ష పార్టీలు... ప్రస్తుతం వారి చుట్టే తిరిగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఇక కేసీఆర్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘాలకు 2018 ఎన్నికల ఫలితాలు ఏ మాత్రం రుచించలేదని చెప్పొచ్చు. ఆయన్ను ఓడించాలన్న కసి నెరవేరలేదు.. పైగా భారీ మెజార్టీతో మరోసారి అధికారంలోకి వచ్చారు. అయితే ప్రస్తుతం కూడా కేసీఆర్ ను ఓడించాలన్న అభిప్రాయంతో పలు విద్యార్థి సంఘాలు ఉన్నాయి. పేపర్ లీకేజ్ ఎపిసోడ్ తో కేసీఆర్ అధికారం కోల్పోవటం ఈజీనే అన్న అంచనాకు వస్తున్నారు. అయితే నిజానికి పేపర్ లీక్ అనేది కొత్త విషయం ఏమీ కాదు. ఒక్క తెలంగాణలోనే ఇలాంటి ఘటన జరగలేదని గమనించాలి. గతంలో చూస్తే గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్ తో పాటు పలు రాష్ట్రాల్లో కూడా లీకేజీ ఘటనలు వెలుగు చూశాయి.గుజరాత్ విషయానికి వస్తే 2014 నుంచి తొమ్మిదికి పైగా పరీక్షా పత్రాలు లీకేజీ అయ్యాయి. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలు అక్కడి సర్కార్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాయి."పేపర్ లీక్ ప్రభుత్వం" అనే పేరు కూడా పెట్టాయి అయితే ఈ క్రమంలో జరిగిన ఏ ఎన్నికల్లో ఈ ప్రభావం కనిపించలేదు. అధికార పక్షానికి మరోసారి పట్టం కట్టిన పరిస్థితులు దర్శనమిచ్చాయి. ఇలాంటి సమస్యల ద్వారా(పేపర్ లీక్) సామాన్య ఓటర్లు ప్రభావితం కావటం చాలా అరుదు అనేది ఈ ఫలితాల ఆధారంగా నిరూపితమైందని పలువురు విశ్లేషకులు ప్రస్తావిస్తున్నారు.అయితే ప్రస్తుతం పేపర్ లీకేజ్ దృష్ట్యా... తెలంగాణలోని కేసీఆర్ పాలనపై ఓటర్లు తీవ్రమైన అసంతృప్తితో పాటు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే 2018 ఎన్నికల మాదిరిగా... వచ్చే ఎన్నికల్లో కూడా నీళ్లు, నిధులు, నియమాకాల కోణంలో ఓటింగ్ జరగకపోవచ్చనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఈ అంశాలే ప్రధానంగా లేదా కేంద్రీకృతంగా ఓటింగ్ జరగకపోవచ్చనే చర్చ కూడా ఓ వైపు నుంచి వినిపిస్తోంది.మొన్నటి వరకు తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ బీజేపీపై బీఆర్ఎస్ ఆరోపణలు గుపిస్తోంది. ఈ క్రమంలో ఇరు పార్టీల మధ్య పెద్ద డైలాగ్ వారే నడుస్తోంది. ఈ క్రమంలో పేపర్ లీక్ పరిణామం చోటు చేసుకోవటంతో మరో టర్న్ తీసుకుంది. ఈ పరిస్థితులను కాంగ్రెస్ కాస్త అనుకూలంగా మార్చుకుంటే.. రెండు పార్టీలను సూటిగా కార్నర్ చేసే అవకాశం ఉందన్న టాక్ కూడా ఉంది. మరోవైపు కాంగ్రెస్, బీజేపీ,తో పాటు ఇతర పక్షాలు కలిసి 'టీ–సేవ్ వంటి వేదికలు ఏర్పాటు చేసే ప్రయత్నాలు కూడా జరిగిపోతున్నాయి. యూత్ ను ఏకతాటిపై తీసుకొచ్చి... ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్న సీన్ లు కూడా కనిపిస్తున్నాయి.నిజానికి 2018 ఎన్నికల్లో కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో అగ్రభాగాన నిలిచాయని చెప్పొచ్చు. బీఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకురావటానికి కూడా ఇవే ఉపకరించాయని సింగిల్ వర్డ్ లో చెప్పొచ్చు. ఈ టైంలో నిరుద్యోగులను కూడా పెద్దగా పట్టించుకున్న పరిస్థితులు లేవు. అయినప్పటికీ కేసీఆర్ సునాయసంగా విజయం సాధించారు. అంటే ఇక్కడ ఏం అర్థం చేసుకోవచ్చంటే?. సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొనే సగటు తెలంగాణ ఓటరు ప్రభావితం అవుతున్నారని అనొచ్చు?! నిరుద్యోగం, పేపర్ లీక్ వంటి అంశాలతో ఓటర్లను ప్రభావితం చేయటం కాస్త కష్టతరమేనే పలువురు చెబుతున్నారు. ఇలాంటి అంశాలతో ప్రతిపక్ష పార్టీలను కూడా నమ్మే అవకాశం లేదని అంటున్నారు. ఇలాంటి ఘటనలు రాబోయే రోజుల్లో జరగకపోవచ్చని గ్యారెంటీ ఇస్తారా అన్న చర్చ కూడా ప్రజల్లో ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా తాజా పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు గట్టి అస్త్రాలతోనే బరిలో దిగుతున్నట్లు కనిపిస్తోంది. అయితే ప్రభుత్వంపై విపక్షాలు కుట్ర చేస్తున్నాయంటూ తిప్పికొడుతూ? బీఆర్ఎస్ కూడా ఎన్నికల రణరంగంలోకి వస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. టీఎస్పీఎస్సీ లీకేజ్ వ్యవహారం మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓ మాయని మచ్చే అని పలువురు అంటున్నారు. అయితే ఇది ఎంత వరకు తెలంగాణ ఓటర్లను ప్రభావితం చేస్తుంది?? ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు ఎంతవరకు తోడ్పడుతుంది..? సైలెన్స్ ఓటింగ్ ఎటువైపు మళ్లుతుంది..? వంటి ప్రశ్నలను మాత్రం ఫర్ ఫెక్ట్ గా అంచనా వేయలేమని చెప్పొచ్చు..! మరికొద్ది నెలల్లో జరగబోయే ఎన్నికల ఫలితాలే? వీటికి సమాధానం అని భావించవచ్చు?.!

# కొడుకు, బిడ్డ జైలుకు పోవడం ఖాయం

**కరీంనగర్**

కరీంనగర్ జైలు నుండి విడుదలైన అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకుపై అతి త్వరలో వరంగల్ లో భారీ ఎత్తున నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తాం. పేపర్ కుట్ర దారులు వాళ్లే. తెలుగు పేపర్ ఎవరు లీక్ చేశారు. హిందీ పేపర్ ను లీక్ చేయాల్సిన అవసరం ఎవరికైనా ఉంటుందా? టెక్నాలజీలో మేమే తోపని చెప్పేటోళ్లు లీకేజీ కుట్రను ఎందుకు చేధించడం లేదు ? మీకు దమ్ముంటే ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి. ఎవరో షేర్ చేస్తే నాకేం సంబంధం ? వరంగల్ కమిషనర్ కు తెలివి ఉందా? మీ చేతగానతనాన్ని మాపై నెడతారా ? కమిషనర్ ... మీ సంగతి తేలుస్తాం. నల్లగొండ సహా ఇతర జిల్లాల్లో ఏమేం చేశారో అన్నీ బయటకు తీస్తామని హెచ్చరించారు. మా అత్తమ్మ నన్ను కొడుకు లెక్క చూసుకుంది.

ఆమె చనిపోతే అంతిమ సంస్కార కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత నామీద ఉందని తెలిసినా పోలీసులు కనికరం చూపలేదని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఎంపీ పట్ల వ్యవహరించే తీరు ఇదేనా? ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పరు... నోటీసులివ్వరు. పోలీసుల తీరుతో పోలీసులు తలదించుకునే దుస్థితి వుంది. సెల్ ఫోన్ తో మీకు ఏం అవసరం? లీకుతో నాకు సంబంధం లేదని నా పిల్లలు, దేవుడిపై ప్రమాణం చేస్తా. సీపీ... నేను కుట్ర చేసినట్లు ప్రమాణం చేసే దమ్ముందా? పోలీసులే మీ తీరుతో తలదించుకుంటున్నారు. 30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్ నాశనమైతుంటే కేసీఆర్ ఎందుకు స్పందించరు ? మీరు ఇంకెన్నాళ్లు విలాసవంతమైన జీవితం గడుపుతారు? నా ఇంటిపై దాడిపై ప్రివిలేజ్ నోటీసులిస్తా. బాధ్యులందరినీ కోర్టుకు ఈడుస్తా. నన్ను బొమ్మల రామారంలో రిలీజ్ చేస్తే జైలుకు ఎందుకు పంపారు? గంటల తరబడి వాహనాల్లో ఎందుకు తిప్పారు? లీకైన పేపర్ ను జర్నలిస్టు షేర్ చేస్తే తప్పేంటి ? ఎగ్జామ్ సెంటర్లోకి వెళ్లి పేపర్ లీక్ ఎట్లా చేశారు ? నేను 2 వేల మందితో సెల్ఫీలు దిగుతా.... అందరితో లింకులున్నట్లేనా ? పోలీసులకు బలగం సినిమా చూపిస్తేనైనా బంధాల విలువ తెలుస్తుందేమో. నాపై పీడీ యాక్ట్ కేసు పెట్టాలంటున్న హరీష్ పై హత్యానేరం కేసు పెట్టాలి. 1400 మంది బలిదానాలకు కారకుడు హరీషే. కేటీఆర్ ను సీఎం చేస్తే జంప్ జిలానీ హరీషే. ఇంటర్మీడియట్ విద్యార్థుల మరణానికి కారకుడైన కేటీఆర్ పై పీడీ యాక్ట్ పెట్టాలి. దేశంలోని ప్రతిపక్షాలన్నింటికీ డబ్బులిస్తానని చెప్పిన కేసీఆర్ సంగతి తేల్చాలి. ప్రజల కోసం ఎన్ని సార్లైనా జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకుపై మాట్లాడితే పిచ్చోడంటారా?

ఆత్మహత్యలు, ఉద్యోగుల జీతాలుసహా ప్రజా సమస్యలపై నిలదీస్తే పిచ్చోళ్లంటారా? తాగుబోతు చేతిలో తెలంగాణ. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించుకుంటారు. తెలంగాణ ప్రజలు బర్బాద్ కావాలా? దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలి. ఇచ్చిన హామీల అమలుపై చర్చించేందుకు సిద్ధమా ? తెలంగాణపై కేసీఆర్ కు తెగదెంపులయ్యాయి. నీ కొడుకు, బిడ్డను జైలుకు పంపడం ఖాయం. జై తెలంగాణ అంటూ జెండా మోసిన వాళ్లంతా ఏమయ్యారు? కేసీఆర్ కొడుకుకు అహంకారం తలకెక్కింది. దోచుకోవడానికే కేసీఆర్ కుటుంబం పాలన చేస్తోంది. కేసీఆర్ కుటుంబం అవినీతి, అరాచకాలపై ప్రజలు విసిగెత్తిపోయారు. కేసీఆర్ పాలనను అంతమొందించేందుకు మరో ఉద్యమానికి సిద్ధమైనమని అన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తాలారా.... తెలంగాణ కోసం కలిసి రండి. తెలంగాణ అభివృద్ధికి మోదీ సిద్ధమైనా సహకరించని కేసీఆర్. రేపు పరేడ్ గ్రౌండ్ లో జరిగే ప్రదాని మోదీ సభకు ప్రతి ఒక్కరూ తరలిరండి. బీజేపీ దమ్మేందో చూపిద్దాం. అండగా ఉన్న జాతీయ నాయకత్వానికి, లీగల్ టీం, కార్యకర్తలకు ధన్యవాదాలు. మేం సిద్దాంతాల కోసం పనిచేసే వాళ్లం. తెలంగాణలో కాషాయ జెండాను రెపరెపలాడిస్తాం. సింగరేణిలో సమ్మె చేస్తామన్న కేసీఆర్ సర్కార్ కు దమ్ముందా? సింగరేణిలో 51 శాతం వాటా రాష్ట్రానిదే. 49 శాతం వాటా ఉన్న కేంద్రం ప్రైవేటీకరణ ఎలా చేయగలదు? సింగరేణిని ప్రైవేటీకరణను బీజేపీ పక్షాన వ్యతిరేకిస్తాం. సింగరేణి కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని ఆరోపించారు.ఏడాదికోసారి కేసీఆర్ కుటుంబం వాటాలు పంచుకుంటుంది. మోదీ వస్తున్నారని తెలిసి రెచ్చగొట్టేందుకే కేసీఆర్ కుట్రలు. సింగరేణి కార్మికులందరికీ అన్ని విషయాలు తెలుసని అన్నారు.

## మహిళలకు కుచ్చుటోపి

**హైదరాబాద్**

బిజినెస్ పేరుతో మహిళల వద్ద నుండి లక్షలు, కోట్ల రూపాయలు తీసుకొని ఒక మహిళ చేతులెత్తేసింది. స్వర్ణలత అనే మహిళ తమను భారీ ఎత్తున మోసం చేసిందని పద్నాలుగు మంది బాధిత మహిళలు ఎల్ బీ నగర్ డిసిపి కార్యాలయం చేరుకున్నారు. వారిని వనస్థలిపురం పిఎస్ కి వెళ్లి ఫిర్యాదు చేయవలసిందిగా బాధితులకు అధికారులు చెప్పడంతో వారంతా వనస్థలిపురంలో పిర్యాదు చేసారు. సుమారుగా 50 మంది బాధితులు ఉన్నట్లు 14 కోట్లు తీసుకొని పరారైనట్లు వారు ఆరోపించారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలు తెలియచేయాలి

**పాలకొల్లు**

వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి (7) నుండి 20వ తారీఖు వరకు వైసిపి పార్టీ శ్రేణులు వాలంటరీలు గృహసారదులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రతి ఇంటికి ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలు అందినవా లేదా ప్రభుత్వం పై సానుకూలంగా ఉన్నారా ఇలా పలు ప్రశ్న లకు లబ్ధిదారులను అడిగి ఇంకా ఏమైనా రావలసినవి పెండింగ్ పనులు ఏమైనా ఉన్నాయని తెలుసుకుని వాటిని కూడా నమోదు చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మావుళ్ళమ్మ పేట లో జడ్పీ చైర్మన్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి యాభై లక్షల కుటుంబాలను కలవటం అలాగే ఐదు కోట్ల జనాభాని కలుసుకునే కార్యక్రమం ఇది అని, 14 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వం కంటే వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు విధానం బాగుందా లేదా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా అని ప్రజల నుండి నేరుగా తెలుసుకోవడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు

## హత్యకేసులో నలుగురు అరెస్టు

**చంద్రగిరి**

ఈనెల 1వ తేదీన జరిగిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి నాగరాజు హత్య కేసును చంద్రగిరి పోలీసులు చేధించారు. చలనం సృష్టించిన ఈ కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు అయ్యారు. నిందితులు నాగరాజును హత్య చేసి కారు ముందు సీట్లో ఉంచి పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఏ 1 నిందితుడు రిపుంజయ భార్యతో నాగరాజు తమ్ముడు పురుషోత్తం కు ఉన్న వివాహేతర సంబంధమే హత్యకు ప్రధాన కారణమని అడిషనల్ ఎస్పీ వెంకట్రావు వెల్లడించారు. ఈ కేసులో ఏ1 రిపుంజయ, ఏ2 చానుఖ్య ప్రతాప్, ఏ3 గోపీనాథ్, ఏ4 రమేష్, ఏ5 కుమార్ లు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ చాణక్య ప్రతాప్ అరెస్టుకు చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నాం. గురువారం సాయంత్రం రేకల చెరువు అనుపల్లె వద్ద ముద్దాయిలను అరెస్టు చేసాం. నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తున్నాం. వీరంతా పథకం ప్రకారము హత్య చేశారు. హత్య స్థలంలో ఒకవాహనం దహనం కాగా మరో మూడు వాహనాలు హత్యకు ఉపయోగించారు. మృతుడు నాగరాజు రిపుంజయ మధ్య ఫోన్ సంభాషణలో గొడవ పడ్డ ఆడియో టేప్ సేకరించాం. హత్య చేసి తగలబెట్టి ప్రమాదవశాత్తు జరిగినట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేశారు. ఇప్పటికే నలుగులు నిందితులను అరెస్ట్ చేశాం, ఏ2 చాణఖ్య ప్రతాప్ పరారిలో ఉన్నాడని అన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**విజయవాడ**

దేశవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవులు తమ కోసం ప్రాణాలు అర్పించిన యేసును భక్తి శ్రద్ధలతో తలుచుకున్నా రు. తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.యేసు త్యాగాన్ని తలచుకుంటూ క్రైస్తవులంతా భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.గుడ్ ఫ్రైడే సందర్భం గా ఏపీలో ప్రముఖ చర్చిల్లో క్రీస్తు నామ స్మరణలు మిన్నంటాయి.పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. జీసస్ను బందించడం నుంచి శిలువ వేసే వరకు జరిగిన ఘట్టాలను నాటకం రూపంలో ప్రదర్శించారు.ఈ వేడుకలను పురస్క రించుకొని జిల్లాలోని దాదాపు అన్ని క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థన లు చేశారు. యేసు క్రీస్తు ను సిలువ వేసిన రోజునే క్రైస్తవులు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటిగా గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటున్నారు

## క్రికెట్ ఆడుతుండగా హార్ట్ స్ట్రోక్

**సిద్దిపేట**

హుస్నాబాద్ లో కేఎమ్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో అపశృతి చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతుండగా బౌలింగ్ వేస్తున్న క్రమంలో హార్ట్ స్ట్రోక్ తో శనిగరం ఆంజనేయులు (37) అనే యువకుడు మృతి చెందాడు. మృతున్ని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు కుప్పకూలగానే యువకుడికి సిపిఆర్ చేసి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కూడా చికిత్స చేసిన ప్రయోజనం లేకపోయింది. క్రికెట్ ఆడుతూ యువకుడు మృతి చెందడంతో సహచర మిత్రులు, క్రీడాకారులు విషాద వదనంలో మునిగిపోయారు.

# ఉత్తుత్తి కేసులతో ప్రతీకారం

**వరంగల్:**

టెన్త్ ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారం ఢిల్లీ దాకా వెళ్ళింది. ఈ కేసులో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్టయిన నేపథ్యంలో నిబంధనల ప్రకారం లోక్ సభ సెక్రటేరియట్ బులిటెన్ రిలీజ్ చేసింది. 151 సీఆర్పీసీ కింద ముందస్తు కస్టడీలోకి తీసుకున్నామని బొమ్మల రామారం పోలీసులు తెలిపినట్లు బులిటెన్ లో తెలిపింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నందుకే బండి సంజయ్ ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కరీంనగర్ లో సంజయ్ ని అరెస్ట్ చేసి తర్వాత రాజకొండ పరిధిలోని బొమ్మల రామారం స్టేషన్ కు తరలించినట్లు బులిటెన్ లో వెల్లడించారు. అనంతరం కస్టడీ నుంచి విడిచిపెట్టినట్లు లోక్ సభ ప్రివిలేజ్ కమిటీకి కరీంనగర్ పోలీసులు తెలిపారు. అదలా ఉంటే 10వ తరగతి పేపర్ లీకేజీ కేసులో అరెస్ట్ అయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు.... ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈలోపు బండి సంజయ్ బెయిల్ పిటిషన్ వేసుకోవచ్చని తెలిపింది. అయితే విచారణ సందర్భంగా హై కోర్ట్, టెన్త్ క్వశ్చన్ పేపర్ పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చాక అది లీకేజ్ ఎలా అవుతుందని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అసలు బండి సంజయ్ చేసిన తప్పేంటని అడిగింది. పేపర్ బయటకు వచ్చాక వాట్సాప్‌లో ఫార్వార్డ్ మాత్రమే చేశారని.. కానీ పేపర్ లీకేజీలో బండి సంజయ్ పాత్ర లేదు కదా అని ప్రశ్నించింది. పేపర్ బయటకు వచ్చాక ప్రతిపక్ష నేతగా ఈ అంశాన్ని ఎలా అయినా వాడుకోవచ్చని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం నెత్తిన మినీ మొట్టికాయలు వేసింది. ఇప్పటికే కింది కోర్టులో బెయిల్ పిటిషన్ వేశామని బండి సంజయ్ తరపు న్యాయవాది రామచంద్రరావు హైకోర్టుకు తెలిపారు. దానిపై ఏప్రిల్ 06వ తేదీనే తీర్పు వచ్చేలా ఆదేశాలని ఇవ్వాలని కోరారు. మార్చి8వ తేదీన ప్రధాని మోదీ పర్యటన ఉండటంతో .. సంజయ్‌పై కింది కోర్టు ఇచ్చిన రిమాండ్ రిజెక్ట్ చేయాలని కోరారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ.. కింది కోర్టులో బెయిల్ రాకుంటే హైకోర్టులో హౌజ్ మోషన్ పిటిషన్ వేసుకోవాలని సూచించింది. రిమాండ్ క్వాష్ పిటిషన్‌పై విచారణను ఈనెల 10కి వాయిదా వేసింది. అయితే, ఈకేసుకు సంబంధించి అంతిమ తీర్పు ఎలా ఉంటుందనేది పక్కన పెడితే, ఈ కేసు రాజకీయంగా మరింత సంచలనంగా మారే సంకేతాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఢిల్లీ మద్యం కుంభకోణం కుసు, సుఖేష్ చంద్రశేఖర్ కేసు, టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును అస్త్రాలుగా చేసుకుని బీఆర్ఎస్ ను ఇరకాటంలో పెట్టేందుకు ఢిల్లీ నుంచి బీజేపీ పావులు కదుపుతుంటే, అందుకు ప్రతిగా బీజేపీకి దీటుగా సమాధానం చెప్పడానికి బిఆర్ఎస్ రెడీ అయింది. రాష్ట్రంలో బిజెపి నాయకులను ఉక్కిరిబిక్కిరి చేయాలని నిర్ణయించుకున్న బీఆర్ఎస్ తన వ్యూహంలో భాగంగా బిజెపి స్లీపర్ సెల్స్ పై నిఘా పెట్టడమే కాకుండా, వారి వ్యూహాలను ఎప్పటికప్పుడు ముందే గుర్తించి ప్రజా క్షేత్రంలో ప్రజలకు అర్థమయ్యేలా చెప్పేందుకు సిద్దమైంది. అయితే న్యాయస్థానాలు చేసే వ్యాఖ్యలు, ఇచ్చే తీర్పులు ఎలా ఉన్నా అంతిమంగా ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారు అనేదే కీలకమని అంటున్నారు. నిజానికి ఈ మొత్తం వ్యవహారం కాంగ్రెస్ నాయకులు అభిప్రాయ పడుతున్నట్లుగా బీజేపీ, బీఆర్ఎస్ ఉమ్మడి వ్యూహంలో బాగంగా సాగుతున్న రాజకీయ క్రీడ అయిన కావచ్చు అనే అనుమానాలు లేక పోలేదు.

# రాష్ట్ర ప్రజల భరోసా వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**ప్రజలకు మంచి చేయడమే జగన్ ఏకైక లక్ష్యం**

**అర్హత ఉన్న వారందరికీ నేరుగా సంక్షేమ ఫలాలు**

**వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి**



**బద్వేలు**

రాష్ట్ర ప్రజల భరోసా ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి అని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అన్నారు ప్రజలకు మంచి చేయడమే జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యమని ఆయన పేర్కొన్నారుజగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి ముందు శుక్రవారం బద్వేలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పై రాష్ట్ర ప్రజలకు ఎంతో నమ్మకం ఉందన్నారు గత నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేసినట్టు చెప్పారు అర్హత కలిగినవారికి దళారీ పెత్తనం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సంతోషంగా ఉన్నారన్నారు గిట్టనివారు తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్ర పరువు తీసే ప్రయత్నాల్లో ఉన్నారని వారి మాటలు ఏమాత్రం విశ్వసించవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేస్తామని చెప్పారు బద్వేలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి సత్యం పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలు ప్రజల నుండి తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంలా తీసుకుపోతామని గోవిందరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వైకాపా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు సమావేశంలో బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ సాయి కృష్ణ గోపాల స్వామి సివిల్ సప్లై డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి సగర సంగం చైర్మన్ రమణమ్మ బద్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి వైకాపా నాయకులు సింగ సాని శివయ్య వెంకటేశ్వర్లు యద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభంజనంలా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

**బద్వేలు**



బద్వేలులో శుక్రవారం ప్రభంజనముల జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారు బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కదిలారు పట్టణంలోని బావ నారాయణ నగర్ అమ్మవారి శాల వీధి మరో రెండు వీధుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి వెంట ఆయన మార్గంలో నాయకులు కార్యకర్తలు కదిలారు వెళ్లిన ప్రతిచోట వీరికి ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు ప్రజలనుండి సానుకూల స్పందన లభించింది అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వారు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు అందుతున్నాయని ప్రజలు చెప్పడంతో నాయకుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది దళారీ వ్యవస్థ లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ప్రజలతో అన్నారు గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందని ఆయన ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు ప్రజల సంతోషమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం అని గోవింద్ రెడ్డి పేర్కొన్నారు ఈనెల ఏడో తేదీ నుండి ప్రారంభమైన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం 20 తేది వరకు సాగుతుందని తెలిపారు రాష్ట్ర భవిష్యత్తు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉందని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ఆశీస్సులు అందించాలని ఈ సందర్భంగా ప్రజలను గోవిందరెడ్డి కోరారు ఇంకా పలు విషయాల గురించి ఆయన మాట్లాడడమే కాకుండా ప్రజలు నుండి పలు విషయాలు తెలుసుకున్నారు జోరుగా సాగిన ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు రాచపూడి సాయి కృష్ణ గోపాల స్వామి బద్వేలు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి సివిల్ సప్లై డైరెక్టర్ సుందర రామిరెడ్డి సగర సంఘం చైర్మన్ రమణమ్మ వైకాపా నాయకులు సింగ సాని శివయ్య యద్దారెడ్డి వెంకటేశ్వర్లు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

**జంగారెడ్డిగూడెం**

జగనన్నే మా భవిష్యత్తు అనే మాట ప్రజల గుండెల్లో నుంచి వచ్చిందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఎలిజా మాట్లాడారు. జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అయినప్పటికీ కొంత మంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటింటికి తిరిగి ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తూ , అపోహలను తొలగించే విధంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి , జడ్పిటిసి పోల్నాటి బాబ్జి , ఎంపీపీ కొదమ జ్యోతి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్పర్సన్ వందనపు సాయి బాల పద్మ , షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్బర్ , వైఎస్ఆర్సిపి జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షులు పిపిఎన్ చంద్రరావు , మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై ఎమ్మెల్సీ కళ్యాణి ఫైర్

**విశాఖపట్నం**

ఏపీలో జగన్ సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన అందిస్తున్నారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి చెప్పా రు.ఎప్పుడూ చూడని అభివృద్ధి ఎపి ప్రజలు చూపిస్తున్నారని,ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం పేదవారికి దేవు డిచ్చిన వరం లాంటిదని చెప్పారు. దివంగత నేత రూపాయికి వైద్యం అందిస్తే జగన్ మోహన్ రెడ్డి ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తున్నారని, చంద్రబాబు చేయని ఎన్నో అభివృద్ధి పనులు జగన్ మోహన్ రెడ్డి అందించారని,కరువు,పుష్కరాల్లో తొక్కిసిలాట లాంటి అంశాలకు కేరాఫ్ చంద్రబాబు అని మండిపడ్డారు.జగన్ పాలన చూసి టిడిపి నాయకులు వణికిపోతున్నా రని,ఉత్తరాంధ్ర జిల్లాలకు నాలుగు మెడికల్ కాలేజీ లు ఇచ్చిన నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు.ఉద్దానం కిడ్నీ బాధితులకు పదివేలు పెన్షన్ ను జగన్ అందించా రని చెప్పారు.

## పోలీసులు వైమానికి దాడులు చేస్తున్నారు

**బీజాపూర్**

చత్తీస్ ఘడ్ లోని సుక్మా, బీజాపూర్ జిల్లాల సరిహద్దు ప్రాంతం పామేడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు క్యాంపులపై పోలీసులు వైమానిక దాడులు చేస్తున్నారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. బట్టిగూడా, కవర్ గట్టా, మినగట్ట, దబ్బగట్ట ప్రాంతాల్లో మావోయిస్టు క్యాంపులపై డ్రోన్లు, హెలికాప్టర్లతో పోలీసుల మెరుపు దాడులు జరిపారు. గత నెల 25వ తేదీన అమిత్ షా బస్తర్ డివిజన్ పర్యటన అనంతరం పోలీసులు ఈ వైమానిక దాడులు చేస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాల మేరకే పోలీసులు ఈ చట్ట వ్యతిరేక దాడులకు పాల్పడుతున్నారు. వైమానిక దాడులకు పాల్పడుతూ అమాయక గిరిజనుల ప్రాణాలతో పోలీసులు చెలగాటమాడుతున్నారనని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ మావోయిస్టు పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత ప్రెస్ నోట్ విడుదల చేశారు..

## ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**నంద్యాల**


ఏప్రిల్ ఏడవ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నంద్యాల ఐఎంఏ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశయమైన "అందరికీ ఆరోగ్యం", ఐఎంఏ ఈ సంవత్సరం నినాదం ప్రజారోగ్యం కోసం అంకితం కార్యక్రమంలో భాగంగా ప్రజా అవగాహన నడక ర్యాలీ నిర్వహించారు. స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ నుండి ప్రారంభమైన ఈ వైద్యుల నడక ర్యాలీని రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జఫరుల్లా డాక్టర్ చంద్రశేఖర్ కోశాధికారి పనిల్ నిర్వహణలో జరిగిన ఈ ర్యాలీలో దాదాపు 100 మంది నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఐఎంఏ దేశవ్యాప్తంగా సమర్పన్ దినోత్సవం గా నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా నడక ర్యాలీ ఉచిత వైద్య శిబిరాలు రాష్ట్రంలోని అన్ని ఐఎంఏ శాఖలలో ఈరోజు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రజారోగ్యం కోసం ఐఎంఏ పునరంకితమవుతుందని ప్రకటించారు.ఈ ర్యాలీలో రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ,ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, నంద్యాల మహిళా విభాగం నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మదా, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ మాధవి, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం నాయకులు డాక్టర్ వసుధ, డాక్టర్ లక్ష్మీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# పాలనపై గవర్నర్ నజర్

**విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనపై గవర్నర్ అబ్దుల్ నజీర్ దృష్టిసారించా రు. ఇటీవల ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఓ సమాచారం పంపారు. ప్రతీ నెలా తనకు ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంలోని ప్రతి శాఖకు సంబంధించి ప్రతి నెలా జరిగిన పరిణామాలపై నివేదిక ఇవ్వాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే నివేదికల ఆధారంగానే తాను రిపోర్టులు తయారు చేసి కేంద్రానికి పంపే అవకాశం ఉంది. ప్రతీ నెలా రిపోర్టులు అడుగుతున్నందున? అన్ని అంశాలపై గవర్నర్‌కు స్పష్టత ఇవ్వాల్సిందేనని అధికారవర్గాలు భావిస్తున్నాయి. మొన్నటి వరకూ ఉన్న గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నెలవారీ నివేదికలు అడగలేదు. గత నెల 29న గవర్నర్ కార్యాలయం నుంచి పాలనాపరమైన అంశాలపై ప్రతినెలా నివేదిక పంపాలంటూ సాధారణ పరిపాలన శాఖకు లేఖ అందింది. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రికి నివేదిక పంపాల్సి ఉన్నందున ప్రతి నెలా 3లోగా ఆయా అంశాలపై నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. మరో రెండు రోజులు అదనపు సమయం తీసుకోవచ్చు తప్ప అంతకు మించి జాప్యం చేయవద్దంటూ రాజ్ భవన్ నుంచి స్పష్టమైన సంకేతాలు వెళ్లాయంటున్నారు. గవర్నర్ కార్యాలయం నుంచి ఈ తరహా ఆదేశాలు రావడం అధికారవర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. రాష్ట్రంలోని పరిస్థితులు, ప్రజల స్థితిగతులు, కీలక రంగాల్లో అభివృద్ధి వంటి అంశాపై గవర్నర్ కార్యాలయం నివేదిక కోరింది. రాష్ట్రంలో అమలు



చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యతా స్కీముల వివరాలు అడిగారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు, ప్రజలపై ప్రభావం వంటి అంశాలను పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాల్లో సాధించిన వృద్ధిపై నివేదిక కోరారు. నీటి పారుదల రంగంలో పరిస్థితులు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమంతో పాటు వైద్య సేవలు, సామాజిక ఫెన్షన్లు, నిత్యావసర సరుకుల పంపిణీ, విద్యుత్ సరఫరా, ఇంధన రంగం వృద్ధి, వ్యవసాయ రంగంలో సంస్కరణలు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రప్రదేశ్, ఎస్సీ, ఎస్టీల కేసుల నమోదు వంటి పలు అంశాలపై గవర్నర్ కార్యాలయం నివేదిక కోరింది. రాష్ట్రంలో పేదలకు గృహ నిర్మాణం, పేదరిక నిర్మూలన చర్యలు, పిల్లలు, మహిళల సంక్షేమ పథకాలు, బాలికా విద్య, వికలాంగుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చేపట్టిన చర్యలను ఆ నివేదికలో పొందుపరచాలని గవర్నర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, ప్రాధాన్యతలు, పాలనాపరమైన అంశాలపై గవర్నర్ కార్యాలయం నెలవారీ నివేదిక కోరడంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ వ్యవహారంగానే కొందరు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గవర్నర్ నివేదిక ఇవ్వడమనేది పాలనాపరమైన అంశంలో భాగమేనని చెపుతున్నారు. అయితే వివిధ రాజకీయ పార్టీల నుంచి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పథకాలు దుర్వినియోగం కాకుండా కట్టడి చేయడంలో భాగమని భావిస్తున్నారు. మరో వైపు పొరుగు రాష్ట్రాల్లో తరుచూ ప్రభుత్వం, గవర్నర్ల మధ్య పేచీలు తలెత్తుతున్నందున ఈ తరహా ఘటనలకు ఆస్కారం లేకుండా కేంద్రం తగిన చర్యలు తీసుకోవడంలో భాగమై ఉండొచ్చంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రతిపక్ష టీడీపీ, బీజేపీ, జనసేన సహా అన్ని పార్టీలు వేలెత్తి చూపుతున్నాయి. కొందరు కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఈ క్రమంలో రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం నిశితంగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఏడాదిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గవర్నర్ కార్యాలయం స్పందించడం కీలకంగా చెప్పొచ్చు. నిజానికి బీజేపీయేతర రాష్ట్రాల్లో గవర్నర్లు చాలా యాక్టివ్ గా ఉంటారు. ఉదాహరణకు తెలంగాణను తీసుకుంటేనే .. అక్కడ ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య ఉన్న వివాదం ఇంకా తేలలేదు. సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. కానీ ఏపీ ప్రభుత్వం కేంద్రంతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకుంది. అందుకే గత గవర్నర్ నుంచి ఎలాంటి సమస్యలూ రాలేదు. ప్రస్తుత గవర్నర్ నుంచి కూడా రావని అడిగిన సమాచారం ఇస్తే ఇబ్బందేమీ ఉండదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# ప్రధాని మోదీపై మనీశ్ సిసోడియా ఓపెన్ లెటర్.. తీవ్ర విమర్శలు..

**న్యూఢిల్లీ:**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి సరైన విద్యార్హతలు లేకపోవడం దేశానికి అపాయకరమని ప్రస్తుతం జైలులో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియా హెచ్చరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా మోదీ విద్యార్హతలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో సిసోడియా సీబీఐ, ఈడీ దర్యాప్తును ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.దేశ ప్రజలను ఉద్దేశించి సిసోడియా స్వదస్తూరీతో రాసినట్లు చెప్తూ ఓ లేఖను కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. నేటి యువతకు అనేక ఆకాంక్షలు, ఆశలు, అభిలాషలు ఉన్నాయని, వారు ఏదో సాధించాలని కోరుకుంటున్నారని, అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని సిసోడియా ఈ లేఖలో తెలిపారు. ప్రపంచాన్ని జయించాలని యువత కోరుకుంటున్నట్లు తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో అద్భుతాలు సాధించాలనుకుంటున్నట్లు తెలిపారు. నేటి యువత ఆకాంక్షలను నెరవేర్చే సామర్థ్యం తక్కువ చదువులు చదివిన ప్రధాన మంత్రికి ఉంటుందా? అని ప్రశ్నించారు.సైన్స్ అండ్ టెక్నాలజీ రోజు రోజుకూ అభివృద్ధి చెందుతోందన్నారు. కృత్రిమ మేధాశక్తి గురించి ప్రపంచం మాట్లాడుతోందన్నారు. అటువంటి సందర్భంలో ప్రధాన మంత్రి మాటలను విన్నపుడుగ్భ్రాంతికి గురవుతున్నానని చెప్పారు. డర్టీ డ్రెయిన్‌లో గొట్టం పెట్టి డర్టీ గ్యాస్‌ని తయారు చేసి, దానితో టీ కాచుకోవచ్చునని, ఆహారాన్ని వండుకోవచ్చునని మోదీ చెప్పడం విని తన మనసు విచారంతో క్రుంగిపోతోందని తెలిపారు. డ్రెయిన్ నుంచి వచ్చే డర్టీ గ్యాస్‌తో ఆహారాన్ని కూడా వండుకోవచ్చునా? అని ప్రశ్నించారు. అది సాధ్యం కాదన్నారు. మేఘాల వెనుక ఉన్న విమానాన్ని రాడార్లు గుర్తించలేవని మోదీ చెప్పడంతో యావత్తు ప్రపంచానికి ఆయన బఫూన్ అయ్యారన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు ఆయనను ఎగతాళి చేస్తున్నారన్నారు.మోదీ అల్ప విద్యావంతుడని, సైన్స్ గురించి ప్రాథమిక పరిజ్ఞానం లేదని ప్రపంచమంతటికీ తెలుసునని చెప్పారు. ఇతర దేశాల నేతలు మోదీని ఆలింగనం చేసుకుంటున్నారని, ప్రతి కౌగిలింతకు భారీగా గుంజుకుంటున్నారని ఆరోపించారు. ఏ కాగితాల మీద ఆయన చేత సంతకాలు పెట్టించుకుంటున్నారో తెలియదన్నారు. మోదీ తక్కువ చదువులు చదివిన వ్యక్తి కాబట్టి ఆయనకు ఏమీ అర్థం కాదన్నారు.తాను విద్యావంతుడిని కానని, గ్రామీణ పాఠశాలలో చదివానని మోదీ ఓ వీడియోలో చెప్పారన్నారు. నిరక్షరాస్యుడవడం, తక్కువ చదువులు చదవడం గర్వించదగిన అంశమా? అని ప్రశ్నించారు. తక్కువ చదువులు చదవడాన్ని గర్వకారణంగా భావించే ప్రధాన మంత్రి ఉన్న దేశం తన పిల్లలకు ఉత్తమ విద్యను అందజేయదని చెప్పారు.మోదీ చదివిన డిగ్రీ, పీజీ సర్టిఫికేట్లను ఇవ్వాలని అరవింద్ కేజ్రీవాల్ సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. అయితే వాటిని ఇవ్వవలసిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు ఇటీవల తీర్పు చెప్పింది. కేజ్రీవాల్‌కు రూ.25,000 జరిమానా విధించింది.ఢిల్లీ మద్యం విధానం రూపకల్పన, అమలులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థ ఫిబ్రవరి 26న సిసోడియాను అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ కేసులో ఆయనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆయనకు బెయిలు రాలేదు.

# స్టీల్ ప్లాంట్ కు మద్దతుగా బీఆర్ఎస్ సభ

**విశాఖపట్టణం:**

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీఆర్ లేఖ రాయడం ఆషామాషీ కాదని .. వెనకు భారీ పొలిటికల్ స్కెచ్ ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఆ స్కెచ్ ఏపీలోకి బీఆర్ఎస్ ఎంటర్ ?వడమే. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు పేరుతో బీఆర్ఎస్ ఏపీలో సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. అందుకు సన్నాహకంగానే కేటీఆర్ లేఖ రాశారు. ఉద్యమకారులకు మద్దతు తెలియచేయాలని తోట చంద్రశేఖర్ ను ఆదేశించారని అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ అన్ని ప్రభుత్వరంగ సంస్థలను తన కార్పొరేట్ మిత్రులకు అప్పనంగా కట్టబెడుతోందని కేసీఆర్‌లు పలు వేదికలపై మండిపడ్డారు. ఎల్ఐసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం పాలు పంచుకుంది. ఇప్పుడు అదే ఉద్యమానికి మద్దతుగా విశాఖలో బహిరంగసభ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభ తర్వాతే వైజాగ్‌లో లో పార్టీ బహిరంగ సభకు ప్లాన్ చేసినా.. తర్వాత ఆ ఊసు ఎత్తలేదు. కొంత మందిప పెద్ద నాయకుల్ని చేర్చుకోవాలనుకున్న ప్లాన్ సక్సెస్ కాలేదు. అదే? సమయంలో పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీతో చర్చలు కూడా ముందుకు సాగలేదు. ఈ కారణంగా మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన కేసీఆర్.. నాందేడ్ జిల్లాలో సభలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని అస్త్రంగా చేసుకొని ఏపీలో బీఆర్ఎస్ ప్రస్థానం షురూ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లను ఏపీ పార్టీ చీఫ్ తోట చంద్రశేఖర్,ఇతర నేతలకు అప్పగించినట్టు తెలుస్తోంది. ఈ నెలలోనే కేసీఆర్ సభ ఉండే అవకాశముందని నేతలు చెప్తున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా భారీ బహిరంగ సభ



పెట్టి కార్మికులతో పాటు ఏపీ ప్రజల మద్దతు కూడగట్టాలనే ఆలోచనలో కేసీఆర్‌ఉన్నారని అంటున్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత కేసీఆర్ ఏపీపై ఫోకస్ పెట్టారు. పలువురు నాయకులను చేర్చుకోవాలని ప్రయత్నించినా ఎమ్మెల్యేలు, ఇతర లీడర్ల నుంచి రెస్పాన్స్ రాలేదు. ఏపీలో జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌తో బీఆర్ఎస్ కలిసి పనిచేయబోతోందనే ప్రచారం జరిగినా అదీ తేలిపోయింది. అందుకే నేరుగా సభ పెట్టి ఏపీలో అడుగు పెట్టాలనుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్ రాజకీయాలపై స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందని.. వారి రాజకీయ ఎదుగుదల కోసం తమ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుంటున్నారన్న అనుమానాలు ఉన్నాయని అంటున్నారు. అయితే తాము ఒక్క స్టీల్ ప్లాంట్ కే కాదని.. ప్రైవేటీకరణ చేస్తున్న ప్రతీ కేంద్ర ప్రభుత్వ సంస్థ కార్మికులకూ మద్దతిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. దేవేగౌడ పార్టీ జేడీఎస్‌తో పొత్తు కన్ఫార్మ్ అయిందని, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీతో కలిసి పోటీ చేస్తామని కేసీఆర్ గతంలో సంకేతాలు ఇచ్చారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ఏపి, తెలంగాణ కర్ణాటక సరిహద్దు జిల్లాల్లో 50 స్థానాలు తగ్గకుండా గులాబీపార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. కర్ణాటకలోని మిగతా నియోజకవర్గాల్లో జేడీఎస్‌కు కారు పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పుకున్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ అధికారిక ప్రకటన కార్యక్రమంలో కేసీఆర్ పార్టీ నేతలకు కర్ణాటకలో పోటీపై క్లారిటీ ఇచ్చారు. జేడీఎస్ అధినేత కుమార స్వామి సైతం మొదట్లో కేసీఆర్ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించారు. పిలిచినప్పుడల్లా వచ్చి కేసీఆర్‌కు సపోర్ట్ చేశారు. కానీ ఆ తర్వాత బిఆర్ఎస్‌తో కలిసి పనిచేసే విషయంలో కుమారస్వామి యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. మొదట్లో కేసీఆర్ పిలిచిన ప్రతిచిన్న కార్యక్రమానికి అటెండ్ అయిన కుమారస్వామి ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు హ్యాండ్ ఇచ్చా?. దాంతో జేడీఎస్ సపోర్ట్‌తో కర్ణాటకలో అడుగు పెట్టాలని ఆశించిన బీఆర్ఎస్ బాస్ కేసీఆర్‌కు పరిస్థితులు కలిసి రావడం లేదన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు పోటీ సంగతి సరే.. కనీసం జేడీఎస్‌కు మద్దతుగా ప్రచారం గురించి కూడా కేసీఆర్ పట్టించుకోవడం లేదు.

# జనసేన అంటే అమర్ నాథ్ కి భయం

**అనకాపల్లి**

జనసేన పార్టీ పేరు విన్నా లేదా పార్టీ నినాదం విన్నా మంత్రి అమర్ ఎందుకు భయపడుతున్నాడో తెలియదు అని అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు అన్నారు.ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి అనకాపల్లి లో చోడవరం బస్ స్టాప్ వద్దకు వచ్చిన మంత్రి అమర్ ఆ పక్కనే ఉన్న ఒక ప్రైవేట్ కళాశాల లో ఉన్న కొంతమంది విద్యార్థులు జై జనసేన అని నినాదాలు చేసినందుకు కలెక్టర్, జేసీ స్థాయి అధికారుల సమక్షంలోనే మంత్రి అమర్ పోలీస్ ఎస్ ఐ దివాకర్ ని ఆ విద్యార్థుల సంగతి చూడమని పంపిస్తే కనీసం సంస్కారం లేకుండా ఎస్ఐ ఆ కళాశాల భవనంలోకి ప్రవేశించి జై జనసేన అని నినాదాలు చేసిన విద్యార్థులను జుత్తు పట్టుకుని ఈడ్చుకెళ్ళి పచ్చి బూతులు తిడుతూ వారిని చితకబాదడం చాలా దారుణమని అన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులను ఒక అసాంఘిక వ్యక్తులు లాగా క్రూరంగా కొట్టడం ఎక్కడా జరగలేదు అని అన్నారు. పోలీస్ యూనిఫామ్ లో లేని కొంత మంది వ్యక్తులు సైతం కళాశాల లోకి దూరి విద్యార్థులను కొట్టడం చూస్తుంటే ఇదొక కుట్రపూరితమైన చర్య గా భావించవచ్చు అని అన్నారు.విద్యార్థులు పై దాడి చేసిన ఎస్ఐ దివాకర్ ని తక్షణమే సస్పెండ్ చేసి అతని చేత విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు.రాజకీయాల్లో అనుకూల పరిస్థితులతో పాటు ప్రతికూల పరిస్థితులకు కూడా సిద్ధంగా ఉండాలి తప్ప ఎవరైనా పార్టీ నినాదాలు చేస్తే భౌతిక దాడులు చేయించడం లాంటి పిరికిపంద చర్యలను అమర్ మళ్ళీ పునరావృతం చేసినా జనసైనికుల జోలికి వచ్చినా అమర్ అనకాపల్లి లో తిరగలేని పరిస్థితులు ఏర్పడుతాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తాడ కామరాజు, పల్లెల గణేష్, గంజి సత్య రావు, పేరపు జగదీష్ ,సేనాపతి రవి, గొల్లవిల్లి సూరిబాబు, మంగ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్పోర్ట్ రోడ్డులో క్యాబ్ డ్రైవర్‌పై అటాక్

## కత్తితో దాడి.. క్యాబ్తో పరారయిన దుండగులు

**రంగారెడ్డి**

ఎల్బీనగర్ టు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు యూబర్ లో కారు బుక్ చేసుకున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఎయిర్పోర్ట్ రోడ్డులో క్యాబ్ డ్రైవర్ను కత్తితో దాడి చేసి క్యాబ్తో పరారయిన ఘటన గురువారం తెల్లవారుజామున పహాడిషరీఫ్ పోలీస్స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతుంది. పహాడిషరీఫ్ పోలీసులు, బాధితుని వివరాల ప్రకారం ... కంచన్బాగ్, హఫీజ్బాబానగర్ కు చెందిన మీర్జా ఆజంబేగ్ (21) వృత్తి రిత్యా క్యాబ్ డ్రైవర్. యూబర్ క్యాబ్ సర్వీస్లో డ్రైవర్. గురువారం తెల్లవారు జామున 12.45 గంటలకు యూబర్ యాప్లో వచ్చిన మెసేజ్ప్రకారం టిఎస్ 09 యు.డి 4323 నెంబర్ గల మారుతి కారులో మీర్జా ఆజంబేగ్ ఇద్దరు వ్యక్తులను ఎల్బీనగర్ వద్ద పికప్ చేసుకున్నాడు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో డ్రాప్ చేయాల్సి ఉండగా ముందుగా ఓటీపీ చెప్పమని క్యాబ్ డ్రైవర్ అడిగాడు. ఫోన్ ప్రాబ్లమ్ ఉందని, మార్గ మధ్యలో చెబుతానని చెప్పడంతో పహాడిషరీఫ్ పోలీస్స్టేషన్ దాటగానే ఓ వ్యక్తి వాష్ రామ్ అంటూ కారు ఆపాలని చెప్పడంతో తాను ఎయిర్ పోర్ట్ దగ్గర లోనే ఉందని అక్కడ అపుతానని చెప్పాడు. దీంతో వెనుక సీటులో కూర్చున్న ఓ వ్యక్తి వెనుక నుంచి గట్టిగా పట్టుకోగా, నా పక్కన సీటులో కూర్చున్న వ్యక్తి కత్తితో క్యాబ్ డ్రైవర్పై దాడిచేశాడు. క్యాబ్ డ్రైవర్ తలకు బలమయిన గాయాలు అవ్వడంతో వెంటనే కారు ఆపి కిందకు దిగాడు. సదరు వ్యక్తులు క్యాబ్తో పరారయ్యారు. క్యాబ్ డ్రైవర్ మరొక కారు లిఫ్ట్ తీసుకుని మరీ వెంబండించిన ఫలితం లేకుండా పోయింది. జరిగిన విషయాన్ని తన కారు యజమాని అజ్మత్కు వివరించాడు. వెంటనే యజమాని జీపీఎస్ యాప్ ద్వారా చెక్ చేయగా క్యాబ్ బేగంబజార్లో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే క్యాబ్ డ్రైవర్ మీర్జా ఆజంబేగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పహాడిషరీఫ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తీవ్రంగా గాయపడిన క్యాబ్ డ్రైవర్ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.


# మంత్రి చెల్లుబోయిన పర్యటన

**రామచంద్రాపురం**


డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజక వర్గం రామచంద్రపురం పట్టణం లోని ముచ్చిపల్లి మధ్యనగర్లో శుక్రవారం " జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు ప్రతి సామాన్య కుటుంబానికి గతం కంటే జగనన్న పాలనలో ఎక్కువ లబ్ధి జరిగిందా లేదా అనే సమాచారాన్ని నేరుగా మంత్రి లబ్ధిదారు నుండి ఇంటింటికి వెళ్లి సేకరించారు. దీనిపై మంత్రి కోరిన సమాచారం మేరకు తమకు సంపూర్ణమైన లబ్ధి అందుతుందని అవునని తెలుపుతున్నారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్, అమ్మఒడి, ఆసరా, చేయుత ద్వారా వస్తున్న లబ్ధి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ సిస్టంలో వస్తున్న విధానం బాగుందా అని అడగటం తో పాటు పెన్షన్ లాంటి పథకాలు చేతికి అందించడం బాగుందని లబ్ధిదారులు తెలుపుతున్నారు. అన్ని సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కొనసాగించాలా అనే ప్రశ్నకు కొనసాగించాలని తమ మద్దతు ఇస్తామని తెలుపుతున్నారు. గతంలో ఎమ్మార్వో ఆఫీస్ కి తమ పనులపై వెళ్లడం జరిగేదని నానా అవస్థలు పడేవారమని సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ ద్వారా తమకు మేలు జరుగుతుందని లబ్ధిదారులు మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు.

నా కోసం - నా పిల్లలు భవిష్యత్తు కోసం, "జగనన్నే నమ్ముతాం" అని లబ్ధిదారులు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారుచేసిన స్టిక్కర్ను లబ్ధిదారుల ఫోన్లోకి అంటించడంతోపాటు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ప్రమేయంతో వారి ఇళ్లకు "జగనన్న మా నమ్మకం " తో కూడిన స్టిక్కర్లను అతికించారు.








Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950